విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 105 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 17 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2లో

## తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం

ఫొటో ఫ్రేమ్ షాపులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు



2లో

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

రెండు రోజులపాటు పలు ప్రాంతాల్లో


2లో

## పట్టణాలలో దుర్గతి తప్పా.. ప్రగతి లేదు..

పట్టణ ప్రగతి కార్యక్రమంపై బండి సంజయ్ సంచలన పోస్ట్



# పల్లెవెలుగు బస్సుల్లో మహిళలకు, సీనియర్లకు టి-9 టికెట్



## టి-9 టికెట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన టీఎస్ఆర్టీసీ ఎండీ

- ఈ నెల 18 నుండి అందుబాటులోకి రానున్నట్లు ప్రకటన
- ఒక్కొక్కరికి రూ.20 నుంచి రూ.40 వరకు ఆదా
- ధృవీకరణ ఆధార్ అవసరం

వివరాలు 2లో..

## జూన్ వరకు జాడలేని రుతుపవనాలు



రైతులకు అనుకూలించని వాతావరణం

## ఖమ్మంలో దివ్యాంగులకు ప్రత్యేక పార్క్ ఏర్పాటు



- నడుచుటకు వాకింగ్ ట్రాక్లో ప్రత్యేక టైల్స్
- ఏకాగ్రత సాధించేందుకు మ్యూజిక్ థెరపీ

## వరంగల్ తూర్పులో ఐటీ శాఖ మంత్రి రామన్న పర్యటన




- రూ. 618 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- తూర్పును గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలి
- కేటీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలి
- అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



## హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా చేయాలి

**బీజేపీ సీనియర్ నేత విద్యాసాగర్ రావు**

**కరీంనగర్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** హైదరాబాద్‌ను దేశ రెండో రాజధాని చేయాలని ప్రతిపక్షాలు ఎప్పుడో భావించారని మహారాష్ట్ర మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నేత విద్యాసాగర్ రావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అప్పట్లోనే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కూడా చెప్పారని తెలిపారు. హైదరాబాద్ దేశానికి తలమానికమన్నారు. తెలంగాణలో బీజేపీ పటిష్టంగానే ఉందని, రాజకీయ నిర్ణయాలను పార్టీ అధ్యక్షుడే వెల్లడిస్తారని తెలిపారు. దేశంలో ఓట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో మోదీ పేరిట ఉన్నాయని, జాయింట్ అకౌంట్‌లు ఉన్న ఓట్లపైన దృష్టి పెట్టాలని అన్నారు. వారసత్వ రాజకీయాలపై ఇప్పుడేమీ మాట్లాడనని తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో తాను క్రియా శీలకంగా లేనని ప్రస్తుతం బీజేపీలో సభ్యుడిని మాత్ర అని అన్నారు. కరీంనగర్ కేంద్రంగా పిలుపునిచ్చిన నినాదాలన్నీ విజయవంతమయ్యాయని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.

# పల్లె వెలుగు బస్సుల్లో మహిళలు, సీనియర్ సిటిజన్లకు టి-9 టికెట్

టి-9 టికెట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన టీఎస్ఆర్టీసీ ఎండీ

ఈ నెల 18 నుండి అందుబాటులోకి రానున్నట్లు ప్రకటన

ఒక్కొక్కరికి రూ.20 నుంచి రూ.40 వరకు ఆదా

ధృవీకరణ ఆధార్ అవసరం



**హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** గ్రామీణ, పట్టణ ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. ప్రయాణికులపై ఆర్థిక భారం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం టి-9 టికెట్ అందుబాటులోకి తెచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టీ-24, టీ-6, ఎఫ్-24 టికెట్లను ఇప్పటికే అందిస్తోన్న ఈ సంస్థ మొదటిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల సౌకర్యార్థం టీ-9 టికెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈమేరకు హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో టి-9 టికెట్ పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ టికెట్ ఈ నెల 18 (ఆదివారం) నుంచి పల్లె వెలుగు బస్సుల్లో కండక్టర్ల దగ్గర అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. టి-9 టికెట్ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్స్ కు వర్తిస్తుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుంది. ఈ టికెట్ ద్వారా 60 కిలోమీటర్ల పరిధిలో ఒక్కసారి రానూపోను ప్రయాణం చెయొచ్చు. టి-9 టికెట్ కు రూ.100గా టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. టోల్ గేట్ చార్జీలపైన మినహాయింపు ఇచ్చింది. దీంతో ఈ టికెట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.20 నుంచి రూ.40 వరకు ఆదా అవుతందని సంస్థ ప్రకటించింది. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు వయసు ధృవీకరణ కోసం తమ ఆధార్ కార్డును కండక్టర్లకు చూపించి టి-9 టికెట్ పొందవచ్చు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఈ టికెట్లను కండక్టర్లు ఇస్తారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోనే ఈ టికెట్ చెల్లుబాటు జరుగుతుంది. పల్లె వెలుగు బస్సుల్లో ప్రతి రోజు సగటున 15 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. అందులో మహిళలు, సీనియర్ సిటిజన్లు ఎక్కువగా ఉన్నారు. వీరికి ఆర్థికభారం తగ్గించాలనే ఉద్దేశంతోనే పల్లెవెలుగు బస్సుల్లో టి-9 టికెట్ కు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం శ్రీకారం చుట్టింది. ఈ టికెట్ తో రూ.100 చెల్లించి 60 కిలోమీటర్ల పరిధిలో రానూపోను ప్రయాణించవచ్చు. గ్రామీణ, పట్టణ ప్రయాణికులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సంస్థను ఆదరించాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను అందుబాటులోకి తెచ్చామని, వాటికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వస్తోందని గుర్తు చేశారు. ఆ టికెట్లకు మంచి స్పందన వస్తుండటంతో తొలిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల కోసం టి-9 టికెట్ ను తీసుకువచ్చామని చెప్పారు. ఈ టికెట్ కు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

టి-9 టికెట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ)లు, పీవీ ముని శేఖర్, పురుషోత్తం, కృష్ణ కాంత్, సీటీఎం జీవన్ ప్రసాద్, సీఎంఈ రఘునాథరావు, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో దివ్యాంగులకు ప్రత్యేక పార్క్ ఏర్పాటు

నడుచుటకు వాకింగ్ ట్రాక్లై ప్రత్యేక టైల్స్

ఏకాగ్రత సాధించేందుకు మ్యూజిక్ థెరపీ

**ఖమ్మం, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** ఖమ్మం జిల్లా మయూరి సెంటర్ లో అంధులైన చిన్నారులతోపాటు ఇతర దివ్యాంగులు, వయో వృద్ధులకు సౌకర్యవంతంగా ఉండేలా ఓ పార్కును అభివృద్ధి చేశారు. ప్రత్యేకంగా అంధుల కోసం ఏర్పాటు చేసినట్లుగా సూచించారు. ఇందులో ప్రత్యేక లిపిని సృష్టించిన లూయిస్ బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ పార్క్ ను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినట్లు సమాచారం. దీనిని మంత్రి పువ్వాడఅజయ్ కుమార్ ఆవిష్కరణ చేయనున్నారు. వారికోసం సులువుగా అర్థమయ్యే విధంగా సూచికలను ఏర్పాటు చేసినట్లు అక్కడి కార్యవర్గం తెలియచేశారు.

### వాకింగ్ ట్రాక్పై ప్రత్యేక టైల్స్ ఏర్పాటు

చేతికర్ర సాయంతో నడిచే అంధులు పార్కులో ఇబ్బంది పడకుండా వాకింగ్ ట్రాక్పై ప్రత్యేక టైల్స్ ఏర్పాటు చేయించారు. దారిలో ముందుకు వెళ్లాలని సూచించేలా పొడవుగా ఉండే బుడిపెలతో కూడిన టైల్స్ను ట్రాక్ మధ్యలో పెట్టారు. మలుపు తీసుకోవాల్సిన చోట, మధ్యలో పక్క నుంచి మరోదారి ఉన్న చోట ఈ విషయాన్ని గుర్తించగలిగేలా చిన్న బుడిపెలతో కూడిన అలర్ట్ టైల్స్ ను ఏర్పాటు చేశారు. చేతికర్ర, లేదా పాదాలతో తాకడం ద్వారా అంధులు వీటిని గుర్తిస్తూ సులువుగా నడిచి వెళ్లేందుకు వీలుంటుంది.

### ఇతర దివ్యాంగులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు

అంధులతోపాటు ఇతర దివ్యాంగులు, వయో వృద్ధులకు కూడా ప్రయోజన కరంగా ఉండేలా ఆట వస్తువులను ఈ పార్కులో ఏర్పాటు చేశారు. సీ%--%సా (రెండు వైపులా ఇద్దరు కూర్చుని పైకి కింది ఊగే పరికరం), ఊయల, జారుడు బల్ల వంటి వాటికి రెండు పక్కలా, వెనకాల కుర్చీల తరహాలో పట్టుకునేలా తయారు చేయించారు. పార్కులో ఏర్పాటు చేసిన పంచతత్వ విభాగం (ఇసుక,సన్నని రాళ్లు, గడ్డి, సాధారణ మట్టి, నీళ్లు ఇలా ఐదు రకాలతో కూడిన వాకింగ్ ట్రాక్)లో కూడా రెండు వైపులా ఇనుప కడ్డీలను అమర్చారు. అంధులతోపాటు వయో వృద్ధులు వాటిని పట్టుకుని సులువుగా నడవడానికి వీలవుతుంది. ప్రత్యేక సంగీత పరికరాలు కూడా దివ్యాంగులు, అంధులు మరింత ఏకాగ్రత సాధించేందుకు మ్యూజిక్ థెరపీ ఉపయోగపడుతుందని చెప్తుంటారు. ఈ క్రమంలో పార్కులో వారికోసం ప్రత్యేకంగా సంగీత పరికరాలను ఏర్పాటు చేశారు. కాండెజా, కాంగస్ డ్రమ్స్, ప్రానో పెంటాటోనిక్, బెబల్ డ్రమ్ వంటి వాయిద్య పరికరాలను అమర్చారు. ఇక పార్క్ ఆవరణలో స్థానిక కార్పొరేటర్ మక్బూల్ సొంత నిధులతో చిన్న గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేయించారు.

# వరంగల్ తూర్పులో ఐటీ శాఖ మంత్రి రామన్న పర్యటన





**వరంగల్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శనివారం తూర్పు నియోజకవర్గానికి రానున్నట్లు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12గంటలకు మంత్రి విచ్చేసి సాయంత్రం 6 గంటల వరకు రూ. 618 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపనున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ సుదీర్ఘ పాలనలో తూర్పు నియోజకవర్గం కేవలం కార్మికులను తయారు చేసే కారా?నగానే ఉండిపోయిందన్నారు. రాజకీయాలను అప్పటి నాయకులు తమ అవసరాలకు వాడుకున్నారు తప్ప ప్రజల అభివృద్ధిని కాంక్షించలేదన్నారు. దీంతో ఎలాంటి ప్రగతి లేక పూర్తిగా పాతబస్తీగానే మిగిలిపోయిందన్నారు. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించాక, పెద్దలు, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నభూతో నభవిష్యత్ అన్న చందంగా అభివృద్ధి పరంగా గణనీయమైన మార్పులు జరిగాయన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతున్నదన్నారు. ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న కేఎంసీ, కాళోజీ యూనివర్సిటీ, రీజనల్ ఐ హాస్పిటల్, ఎంజీఎంల కనెక్టివిటీతో వరంగల్ హెల్త్ సిటీగా అద్భుతంగా రూపుదిద్దుకోనున్నట్లు తెలిపారు. ఈ విధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నందున వారికి వచ్చే ఎన్నికల్లో ఇక్కడి సీటును గెలిపించి కానుకగా ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే కలెక్టరేట్ భవన నిర్మాణం జరిగే చోట సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభ ఉంటుందని, ఇందులో ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభను భారీగా విజయవంతం చేయడానికి వర్తక, వాణిజ్య, వ్యాపార వర్గాలు, ఉద్యోగ, కార్మిక సంఘాలు, మహిళలు, యువకులు, పార్టీ కార్పొరేటర్లు, నామినేటెడ్ పోస్టుల్లో ఉన్నవారు, పార్టీ అనుబంధ సంఘాలతో పాటు శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గుండేటి నరేంద్ర కుమార్, చింతాకుల అనిల్, ఓని భాస్కర్, పల్లం పద్మ రవి, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, మరుపల్ల రవి, వస్కుల బాబు, ఆర్టీఏ మెంబర్ గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి కేటీఆర్ పర్యటన వివరాలు ఇలా..

- మధ్యాహ్నం 12.00 గంటలకు వరంగల్ కోటలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరిక.
- 12.10 గంటలకు తూర్పు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ప్రారంభోత్సవం
- 12.30 నుంచి 2.00 గంటల వరకు క్యాంపు ఆఫీస్కు
- 2.10 గంటలకు వరంగల్ సమీకృత జిల్లా కార్యాలయాల కాంప్లెక్స్ కు భూమిపూజ.
- 2.45 గంటలకు దేశాయిపేటలో డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవం.
- 2.45 గంటలకు జిల్లా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన.
- 3.20 గంటలకు కొత్తవాడలో కొండా లక్ష్మణ్ బాపూజీ, చేనేతన్నల విగ్రహాల ఆవిష్కరణ.
- 3.45 గంటలకు మండిబజార్ మైనార్టీ డెవలప్ మెంట్ (ఈద్గా, దర్గాలు, మసీదుల నిర్మాణం) పనుల ప్రారంభం.
- 4.00 గంటలకు వరంగల్ చౌరస్తాలో 16 స్మార్ట్ రోడ్ల ప్రారంభోత్సవం.
- 4.15 గంటలకు వరంగల్ అధునాతన బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన.
- 4.30 గంటలకు ఎమ్మెల్యే సోషల్ మీడియా హౌస్ ప్రారంభోత్సవం.
- 4.45 గంటలకు వరంగల్ ఆర్టీవో జంక్షన్ లో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.
- 5.00 గంటలకు ఉర్సు ఎస్టీపీ ప్రారంభోత్సవం.
- 5.10 గంటలకు ఉర్సు రంగలీల మైదానం, జీడబ్ల్యూఎంసీకి సంబంధించిన ఉర్సు గుట్ట బండ్ ప్రాజెక్ట్, పట్టణ ప్రగతి డెవలప్ మెంట్ వర్క్స్ కు, కుడా కల్చరల్ సెంటర్ కు శంకుస్థాపన.
- 5.30 గంటలకు ఉర్సు దర్గా సందర్శన, దర్గా రెనొవేషన్ వర్క్స్ కు శంకుస్థాపన.
- 6.00 గంటలకు రంగశాయిపేట వద్ద కుడా చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- 6.10 గంటలకు ఖిలా వరంగల్ లో ఫసాడ్ లైటింగ్స్ ప్రారంభం.

# తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం

ఫొటో ఫ్రేమ్ షాపులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు

**తిరుమల, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** తిరుపతి గోవిందరాజు స్వామి ఆలయం దగ్గర శుక్రవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆలయానికి దగ్గర్లోనే ఉన్న ఫొటో ఫ్రేమ్ షాపులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో అవి షాపు మొత్తం వ్యాపించాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది మంటల్ని ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ అగ్ని ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూటే అని భావిస్తున్నారు. ఐతే అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత ఫొటో ఫ్రేమ్ షాపులో వారు అక్కడి నుంచి తప్పించుకున్నారా లేదా అన్నది సమాచారం లభించలేదు. మంటలు చాలా వేగంగా ఇతర షాపులకు వ్యాపించాయి. అక్కడ గాలి బాగా వస్తుండటంతో మంటలు వేగంగా ఎగసిపడ్డాయి. ఫొటో ఫ్రేమ్ షాపులో రకరకాల ఫొటోలు, స్వామి వారి ఫొటోలు ఉంటాయి, ఈ షాపు ఉన్న సందులో ప్రజలు ఎక్కువగా వస్తూ, వెళ్తూ ఉంటారు. ఈ ప్రమాదం కారణంగా అటువైపు రాకపోకలను రద్దు చేశారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం కరెంటు సరఫరా కూడా నిలిపివేశారు. మంటల్ని ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది ఎంతగానో శ్రమించారు. మంటలు అదుపులోకి రావడానికి కొన్ని గంటలు పట్టిందని సమాచారం.


# హైదరాబాద్ రెండు రోజులపాటు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** శుక్రవారం , శనివారం పలు ప్రాంతాల్లో హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నగరానికి రానున్న నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి. శుక్రవారం సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు 17న ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సీటీఓ జంక్ష న్, పీఎన్బీ ఫ్లైఓవర్, జంక్షన్, హెచ్పీఎస్ స్కూల్ ఔట్ గేట్, బేగంపేట ఫ్లై ఓవర్, గ్రీన్‌ల్యాండ్స్ జంక్షన్, మొనప్ప జంక్షన్, యశోద హాస్పిటల్ రోడ్, ఎంఎం. టీఎస్, వివి స్టాట్యూ జంక్షన్, పంజాగుట్ట జంక్షన్, ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు తలెత్తాయి. సికింద్రాబాద్ నుంచి వయా బేగంపేట మీదుగా అమీర్‌పేట్, మెహదీపట్నం వెళ్లే ఆర్టీసీ బస్సులు ఈ రూట్‌లో రాకుండా అప్పర్ ట్యాంక్బండ్‌పై దారి మళ్లించనున్నారు. రాజభవన్ రోడ్, మొనప్ప జం క్షన్, వీవీ స్టాచ్యూ ఖైరతాబాద్ ఈ మార్గాల్లో రెండు వైపులా రోడ్ మూసివేశారు. పంజాగుట్ట రాజభవన్ క్వార్టర్స్ రోడ్డులో వాహనాలకు అనుమతి లేదు. సీటీఓ జంక్షన్, మినిస్టర్ రోడ్డులో వచ్చే వాహనాలను రసూల్పురా జంక్షన్ వద్ద కొంత సమయం పాటు నిలిపివేస్తారు. పంజాగుట్ట, గ్రీన్ ల్యాండ్స్ మీదుగా బేగంపేట ఎయిర్‌పోర్టు మీదుగా వచ్చే వాహనాలను ప్రకాష్ నగర్ టీ జంక్షన్ వద్ద కొంత సమయం నిలుపుదల చేస్తారు. ఈ రూట్‌లలో ప్రయాణించే వాహనదారులు ఆయా సమయాల్లో ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని పోలీసుల సూచించారు.

# పట్టణాలలో దుర్గతి తప్పా.. ప్రగతి లేదు..

పట్టణ ప్రగతి కార్యక్రమంపై బండి సంజయ్ సంచలన పోస్ట్




**హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రగతి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ హయాంలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందింది.. పట్టణాలలో ప్రగతి ఎలా ఉంది అన్న దానిపై ప్రతి జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాక పూర్వం పట్టణాల పరిస్థితి ఏమిటి.. వచ్చిన తర్వాత పట్టణాల పరిస్థితి ఏమిటి అన్నది చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం కెసిఆర్ పాలనలో సాధించిన ప్రగతిని చెప్పేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అయితే పట్టణ ప్రగతి కార్యక్రమంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తాజాగా సంచలన పోస్ట్ పెట్టారు. కెసిఆర్ హయాంలో జరిగింది పట్టణ ప్రగతి కాదని, పట్టణాలకు పట్టిన దుర్గతి అని బండి సంజయ్ పోస్ట్ చేశారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులను, రాష్ట్రవ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న పట్టణాల తీరును చెబుతున్న బండి సంజయ్ డల్లాస్, లండన్ ముచ్చట్లతో రాష్ట్రం ఆగమాగం అయిందని పేర్కొన్నారు. హైదరాబాద్లో పరిస్థితిని వివరించిన బండి సంజయ్ హైదరాబాద్లో వాన వస్తే వరద ఖాయమని, రోడ్లపైన మొత్తం ట్రాఫిక్ భయమని వెల్లడించారు. హుస్సేన్ సాగర్ ఇంకా మురికి మయంగానే ఉందని, మూసీ నది ఇంకా శుభ్రం కాలేదని పేర్కొన్నారు.

---

# జూన్ వరకు జాడలేని రుతుపవనాలు

రైతులకు అనుకూలించని వాతావరణం



**హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):** గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యమవుతోంది. సాధారణంతో పోల్చితే ఇప్పటికే వారం, పది రోజులకుపైగా ఆలస్యంకాగా నైరుతి ఆగమనానికి మరో వారం వరకూ సమయం పట్టవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నెల 20%--%22వ తేదీ నాటికి రావొచ్చని పేర్కొంటోంది. ఇది గత పదేళ్లతో పోల్చితే ఏకంగా పది, పన్నెండు రోజులు ఆలస్యం కావడం గమనార్హం. రుతుపవనాలు రాకపోవడంతో వానలు పడక వ్యవసాయంపై ప్రభావం పడు తోంది. పంటల సాగు మొదలుపెట్టేందుకు జాప్య మవుతోందని, ఇలాగైతే పంటల దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగా వచ్చి మందకొడిగా మారి ప్రస్తుత సీజన్‌కు సంబంధించి ఈ నెల 8న కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు తర్వాత క్రమంగా తమిళనాడుతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. కానీ ఆ తర్వాత మందకొడిగా మారిపోయాయి. రుతుపవనాలు చురుకుగా కదిలేందుకు బంగాళాఖాతంపై నెలకొనే వాతావరణ పరిస్థితులే కీలకం. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, ఉపరితల ద్రోణి, అల్పపీడనాలు వంటివి ఏర్పడితే రుతుపవనాలు వేగంగా వ్యాప్తి చెందుతాయని అధికారులు చెప్తున్నారు. కానీ ఈసారి బంగాళాఖాతంలో అలాంటి పరిస్థితులేవీ నెలకొనలేదని.. పైగా అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాను ప్రభావంతో నైరుతి మందకొడిగా మారిందని అంటున్నారు. ఇంతకు ముందు కాస్త లేటయినా నైరుతి రుతుపవనాలు మే చివరివారం నుంచి జూన్ తొలివారం మధ్య కేరళలో ప్రవేశిస్తాయి. తర్వాత క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. అల్పపీడనాలు, తుఫానులు వంటి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రుతుపవనాల కదలికలు ఉంటాయి. గత పదేళ్లలో రుతుపవనాల రాకను పరిశీలిస్తే 2014, 2016, 2019 సంవత్సరాల్లో ఆలస్యంగా వచ్చాయి. చివరిసారిగా 2019లో లేటుగా ప్రవేశించినా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో, వేగంగా పది రోజుల్లోనే దేశంలోని మెజారిటీ రాష్ట్రాలకు విస్తరించాయి. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం ఈనెల 8న కేరళను తాకిన రుతుపవనాలు తదుపరి మూడు రోజుల్లోనే తమిళనాడు, ఏపీ, కర్ణాటకల్లోకి ప్రవేశించాయి. ఈ నెల 15 నాటికి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు తొలుత అంచనా వేశారు. కానీ రుతుపవనాల కదలిక మందకొడిగా ఉందని తెలంగాణలోకి రావడానికి మరో వారం పడుతుందని వివరిస్తున్నారు. తొలకరి వానల కోసం ఎదురుచూడక తప్పదని అంటున్నారు. రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఒకట్రెండు వర్షాలకే విత్తనాలు నాటితే.. సాగుకు అనుకూలించే అవకాశాలు తక్కువగా ఉంటాయని సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రత ఉక్కపోత నైరుతి మందగమనంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఇంకా అధికంగానే నమోదవుతున్నాయి. సాధారణంగా జూన్ రెండో వారం తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తగ్గిపోతాయి. కానీ ఈసారి చాలాచోట్ల 40 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. దీనికితోడు వాతావరణంలో తేమ శాతం పెరగడం వల్ల ఉక్కపోత కొనసాగుతోందని ఈ పరిస్థితి మరో వారంపాటు ఉండొచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు





దేవరకొండ, జూన్ 16(తీన్మార్ న్యూస్):

దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం, పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన 70 మంది వివిధ పార్టీల నుండి నేడు పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాళ్లకు 500 కే గ్యాస్ సిలిండర్ ఒకేసారి 2 లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు కట్టుకోవడానికి రూ.5,00,000/- అందజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్, మాధవరెడ్డి, స్థానిక ఎంపీపీ పార్వతి చందునాయక్, జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సాధిక్, వెంకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు నేనావత్ కుమార్ నాయక్, హనుమ, తదితరులు పాల్గొన్నారు.

## పురమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ




వలిగొండ, జూన్ 16(తీన్మార్ న్యూస్) :

బీవలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో పురమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1 వ తరగతి నుండి 10 వ తరగతి గల పేద పిల్లలకు సంవత్సరానికి సరిపడా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, జామెట్రీ బాక్స్ లు, బ్యాగ్ మొదలైన వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి విచ్చేసి ఎల్లవేళల పురమి ఫౌండేషన్ కి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, ఇలాంటి కార్యక్రమాలు ఎవరైనా దాతలు ఉంటే వచ్చి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో నర్సిరెడ్డి ముద్ధసాని జయసింహారెడ్డి, మొగిలి పాక గోపాల్, మొగిలిపాక రమేష్, పబ్బు ఎల్లయ్య, సురేష్, పల్లెర్ల రాములు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్య రంగ సమస్యలను గాలికొదిలిన రాష్ట్ర ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సర్వే

హన్మకొండ, జూన్ 16 (తీన్మార్ న్యూస్):



తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య రంగ సమస్యలను గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిస్ట్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజున లస్కర్ బజార్ లోని మర్కజి హై స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో గతంలో పనిచేసినటువంటి స్కావెంజర్స్ లేకపోవడం వలన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రంగా లేవన్నారు. ఉపాధ్యాయులే విద్యార్థులు తమ రూములను శుభ్రం చేసుకుంటున్నారు అన్నారు. దీనివలన ఉపాధ్యాయులు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల మీద దొరల పాలనను కొనసాగిస్తుంది అన్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ప్రధాన సమస్యలు త్రాగునీరు వాష్రూమ్స్ మరుగు దొడ్లు వంట రూమ్లు ఫ్యాన్లు లైట్స్ సరిపడ తరగతి గదులు లేకపోవడం ఇలాంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కొన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ టై బెల్ట్ షూస్ ఇంకా రాలేదు అన్నారు. ఈ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే స్కావెంజర్స్ ను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలి అన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలు తీవ్రం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారుల ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ సాయి సందీప్ రాజకుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'డ్రమ్ సీడర్' సాగు.. భలే బాగు





- డ్రమ్ సీడర్ వెదజల్లే వరిసాగు మేలు
- నాట్లు వేయకుండానే విత్తనాలు చల్లే పద్ధతి
- గ్రామాల్లో పెరిగిన యాంత్రీకరణ
- అవసరమైన రైతులకు డ్రమ్ సీడర్ పరికరం అద్దెకు
- రైతులకు శిక్షణ అవగాహన కల్పిస్తున్న అధికారులు
- ఆసక్తి చూపుతున్న కర్షకులు
- నారు పోయడం, నాట్లు వేయడం ఉండదు
- సులువైన పద్ధతితో వరి విత్తు విధానం
- కూలీల ఖర్చునూ తగ్గించొచ్చు
- డ్రమ్ సీడర్' తో అధిక లాభాలు
- జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 16(తీన్మార్ న్యూస్):

నాటు వేసిన వరికంటే డ్రమ్ సీడర్ సాగుతోనే అధిక దిగుబడి వస్తుందని, డ్రమ్ సీడర్' తో లాభాలు కూలీల కొరత, పెట్టుబడి తగ్గించడంపై అన్నదాతలు దృష్టి పెట్టాలని, వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు వనపర్తి జిల్లా,మదనాపురం మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వరి లో డ్రమ్ సీడర్, వేద పద్ధతులు అధిక లాభాలు మంచి దిగుబడి పై రైతులకు అవగాహన కల్పించిన కేవీకే శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి మరియు వ్యవసాయ అధికారులు ఉమ్మడి మండల ఏడిఏ దామోదర్,ఏవో మున్నా రైతులకు శిక్షణ అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీతో రైతులు కూడా యంత్రీకరణ వ్యవసాయానికి ముందుకు వస్తున్నారని అన్నారు. వరి సాగులో వేద వెదజల్లే పద్ధతి మరియు డ్రమ్ సీడ్ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో రైతులు అధిక లాభాలు పొందలని కోరారు. సాధారణంగా ఎకరం పొలంలో వరి నాట్లు వేయాలంటే 25 కిలోల విత్తనాలు నారు పోయాల్సి ఉంటుంది. నాట్ల కోసం పది మంది కూలీల వరకు అవసరం ఉంటుంది. కానీ, డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా నారు పోయాల్సిన అవసరం లేదు. ఎకరం పొలానికి 8 నుంచి 10 కిలోల వరి విత్తనాలు మాత్రమే అవసరం అవుతాయని అన్నారు. తెలంగాణలో వాతావరణ మార్పుతో వర్షాలు సకాలంలో కురియకపోవడంతో నారు పోయడం, నాటు వేయడం ఆలస్యమవుతున్నది. నారును నెలరోజులు పెంచి నాటు వేయడంతో అధిక ఖర్చు అవుతున్నది. వీటిని అధిగమించేందుకు 'డ్రమ్ సీడర్ సాగు' ఒక ప్రత్యామ్నాయ పద్ధతి అని అన్నారు. ఈ పద్ధతి ద్వారా నేరుగా పొలంలో విత్తనం విత్తుకోవచ్చు. నారు పెంచి నాటు వేసే అవసరం ఉండదు. అలాగే కూలీల ఖర్చును ఆదా చేయొచ్చు. నాటు వేసిన వరికంటే డ్రమ్ సీడర్ పద్ధతి సాగులో అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు చేయాలంటే భూమిని నెలపాటు చదును చేయడం ముఖ్యం. ఎత్తు పల్లాలు లేకుండా చూసుకోవాలి. విత్తనం విత్తే సమయంలో పొలం మడుల్లో నీరు నిలువ ఉండకూడదు. ఎంచుకున్న విత్తనంలో కార్బండైజం కలిపి 12 గంటలు నానబెట్టాలి. అనంతరం విత్తనం సంచుల్లో ఉంచి ముడికట్టి 24 గంటలు ఉంచాలని అన్నారు. వరి విత్తనం ముక్కు పగిలిన గింజలను డ్రమ్ సీడర్లో నింపాలి. 8 వరుసల్లో 20-30 సెంటిమీటర్ల దూరంలో రంధ్రాల నుంచి విత్తనాలు పొలంలో పడుతాయని కోరారు. ఒక నిర్ధిష్ట దూరంలో డ్రమ్‌సీడర్ ద్వారా విత్తనం వేయవచ్చు. కాబట్టి గాలి, వెలుతురు బాగా ప్రసరించి చీడపీడల సమస్య తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏఈఓ లు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



ములుగు, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

మృతురాలి పార్థివ దేహానికి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నివాళులర్పించారు. ములుగు మండలం పత్తిపల్లి గ్రామ పంచాయితీ పరిధి కొడిషలకుంట గ్రామానికి చెందిన పోరీక కవిత మరణించగా విషయం తెలుసుకున్న తస్లీమా శుక్రవారం వెళ్ళి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులు పరామర్శించారు. కవిత మరణం బాధాకరమని, ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి ఇద్దరు పిల్లలు ఉండగా వారి చదువుల కోసం సహకరిస్తానని తస్లీమా తెలిపారు, తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



ములుగు, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పాల్గొన్నారు. ములుగు ఎంపిపి గండ్రకోట శ్రీదేవి - సుధీర్ దంపతుల నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో తస్లీమా పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదిపురుష్ విడుదల అభిమానుల సందోహం

విజయవాడ, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

ప్రపంచవ్యాప్తంగా బాహుబలి ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమా విడుదల అయింది. దాదాపు 7వేల స్క్రీన్ ద్వారా సినిమాను విడుదల చేశారు. సినిమా హిట్ టాక్ రావడంతో అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. విజయవాడలోని దాదాపు అన్ని థియేటర్లలో కూడా ఆదిపురుష్ ఉదయం ఆటతో ప్రారంభమైంది. ప్రతి థియేటర్ వద్ద కోలాహలం నెలకొంది. అభిమానుల అంచనాలకు మించి సినిమాకు హిట్ టాక్ రావడంతో ఎక్కడికక్కడ అభిమానులు తమ అభిమాన హీరోకి పాలాభిషేకాలు నిర్వహించారు. గాంధీనగర్ రాజ్ యువరాజ్ థియేటర్ వద్ద అభిమానులు చిందులు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ఆత్మీయులు కాలం చేస్తే మనోధైర్యంతో ముందుకు సాగాలి

- డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేష్

వెంకటాపూర్, జూన్ 16 (తీన్మార్ న్యూస్) :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ జాన పట్ల సంపత్ తల్లి జాన పట్ల కొమురక్క గురువారం రోజున అకాలం మరణం చెందారు. విషయం తెలుసుకొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్క రమేష్ బుర్ర సమ్మయ్య రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ల రామాచారితో కలిసి డిసిసిబి డైరెక్టర్ రమేష్ పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్ సంపత్ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మీరు అధైర్య పడద్దని మనోధర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు కమిటీ సభ్యులు కూరెల్ల రామాచారి సీనియర్ నాయకులు మల్క రమేష్ బుర్ర సమ్మయ్య గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు సూత్రపు కరుణాకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వాసాల భద్రయ్య పార్టీ నాయకులు సబ్బని రామచందర్ మల్యాల కొమురయ్య మేకల ప్రకాశం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొట్లాట



కూసుమంచి, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

కూసుమంచి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు పొట్లాటకు దిగారు. ఇరువురు మధ్య తోపులాట చోటు చేసుకోవడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఆశ్చర్యపోవడం వారి వంతు అయింది. గొడవ గురించి తెలియడంతో వెంటనే ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ రమేష్ కుమార్ కార్యాలయాన్ని సందర్శించారు. గొడవకు గల కారణాలు వాకబు చేసిన అనంతరం ఇద్దరిలో ఒక ఉద్యోగిని స్థానిక పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు. గొడవకు గల కారణం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ సమయంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. గొడవకు గల కారణం కూడా అదే అనుమానం వ్యక్తం అవుతుంది. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## ప్రభుత్వ గుర్తింపులేని శ్రీ చైతన్య పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి



మక్తల్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ డిమాండ్ చేశారు. దీంతో నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను అడ్డుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కుతు, నిబంధనలను ఉల్లగించి మఖ్తల్ పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పేరుతో బ్రోచర్లు తయారుచేసి, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటూ విద్యార్థులను, విద్యార్థుల తల్లదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా శ్రీ చైతన్య టెక్నో కర్రిక్యులం మరియు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ పేర్లతో వేలు లక్షల ఫీజులు దండుకుంటు విద్యార్థులను తల్లిదండ్రులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఎన్నిసార్లు విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు కూడా స్పందించడం లేదని అన్నారు. కేవలం నర్సరీ తరగతికి ట్యూషన్ ఫీజు,పుస్తకాలు, బస్సు సౌకర్యం, ఇతరత్రా కలిపి 25 నుండి 30 వేల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. ర్యాంకుల పేరుతో విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. పాఠశాల భవనం కూడా పటిష్టమైనది కాదని స్ట్రక్చర్ స్టాండర్డ్ లేదని అయినప్పటికీ అధికారులను బుజ్జగించి పర్మిషన్ గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల నిర్వహించే భవనానికి అనుకుని ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ద్వారా ప్రమాదం పొంచి ఉన్నదని అయినప్పటికీ అధికారులు అనుమతిచ్చే ప్రయత్నం చేసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడడం సరి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా మఖ్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల తల్లిదండ్రులు విద్యార్థులు శ్రీ చైతన్య పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి జీవితాన్ని అంధకారంలోకి నెట్టవద్దని అన్నారు. విద్యార్థుల జీవితాలతో వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య లాంటి విద్యాసంస్థల ఆగడాలను అరికట్టేందుకు ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్, జిల్లా ఎస్.ఎఫ్.ఎస్ కన్వీనర్ సురేష్, నగర ఉపాధ్యక్షుడు వినయ్, హాస్టల్ ఇన్ఛార్జ్ నితిన్, శరణ్, మహేష్ ,నిఖిల్ ,రాజు,లక్ష్మణ్ ,శివప్రసాద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వడ్ల పైసలు జమ చేయాలి

మక్తల్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):



ప్రభుత్వానికి యాసంగి వడ్లు అమ్మిన పైసలు రాక లబోదిబోమంటున్నారని వెంటనే రైతుల అకౌంట్ లలో జమ చేయాలని టీడీపీ నేత మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులు ఆరు కాలము ఎండనక వాననక కూలీల బాధ వర్ష ప్రభావం రోడ్లపై పోసుకొని తడిసి తట్టడై నో ఇబ్బందులు పడి ఆరబెట్టి ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒడ్లు అమ్మి నెలరోజులైనా రైతులకు ఇంకా డబ్బులు రావడం లేదని.వానాకాలం సీజన్ ప్రవేశించిన యాసంగి వడ్ల పైసలు రాకపోవడం వల్ల అన్నదాతలు దిగాలు చెందుతున్నారు. రైతులు ప్రభుత్వ వరి కేంద్రంలో అమ్మిన నాలుగైదు రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం నెలల తరబడి అయినా రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తుంది. రైతులు వడ్ల పైసల కోసం కళ్ళలో ఒత్తులు వేసుకొని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పుడే వానకాల నార్లు పోయడం మొదలైన పెట్టుబడులు ఉండగా ట్రాక్టర్ కిరాయిలు వరి కోత మిషన్ కిరాయిలు ఇవ్వకపోగా మిషన్ ఓనర్స్ రైతుల ఇండ్లకు తిరుగుతున్నారు. ప్రభుత్వంకు రైతులు వడ్లు అమ్మినచో తరుగు లేకుండా క్యాష్ కటింగ్ లేకుండా వస్తాయని ఆశపడి నిరాశ చెందినారు. రైతులు వెళ్లి అధికారులు అడిగినచో మేము బిల్లులు చేశాము పైనుంచి రావడం లేదని సమాధానం చెబుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే రైతు పక్షపాతిగా రైతులకు డబ్బులు చెల్లించే వరకు పెద్ద ఎత్తున ఆందోళ కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## వెంకటాపూర్ సైదమ్మ(మాదిగ)కు రక్షణ కల్పించండి

- ఆమెపై దాడిచేసిన నిందితులను ఎస్సీ,ఎస్టీ చట్టం ప్రకారం వెంటనే అరెస్టు చేయాలి
- కేఎన్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గురుమిళ్ళ రాజు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

శ్రీరంగాపూర్ మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన ఈరపాగ సైదమ్మ (మాదిగ) 2019 లో ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీతో ట్రాక్టర్ కొనుగోలు చేసింది. గత సంవత్సరం అదే గ్రామానికి చెందిన బుక్క ఆనంద్ తండ్రి సుదర్శన్ కి ఒక్క సంవత్సరానికి ట్రాక్టర్ ను కిరాయికి ఇచ్చారు. ఆ ప్రకారం గడువు ముగిసిన తర్వాత తేదీ 16-03-2023 నా మా ట్రాక్టర్ మాకు ఇవ్వమని అడగగా నువ్వు ట్రాక్టర్ ను మాకు అమ్మినావని దబాయిస్తూ కులం పేరుతో దూషిస్తూ బుక్క ఆనందం, బుక్క సుదర్శన్, బుక్క సునీత, బుక్క శంకర్, అరుణమ్మ ,అరుణమ్మ కొడుకు సాయిలు సైదమ్మ ఇంటి దగ్గర ఉన్న ట్రాక్టర్ ని తరలించక పోతుంటే అడ్డుపడిన సైదమ్మను కులం పేరుతో దూషిస్తు దాడి చేసి రవికా చీరను చింపి అవమానానికి గురి చేసి ట్రాక్టర్ ని తరలించుక పోయారు. ఫిర్యాదు చేయడానికి పోతే శ్రీరంగాపూర్ ఎస్సై పట్టించుకోలేదు. పైగా అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ నీపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బొక్కల తోస్తామని బెదిరించాడు. దాడి జరిగి మూడు నెలలు కావస్తున్న ఇప్పటివరకు నిందితుల పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యం చేస్తూ నిందితుల పక్షపాతం వహిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులో నేర విచారణ అధికారి అయిన డిఎస్పి 90 రోజులు కావస్తున్న ఇప్పటివరకు బాధిత గ్రామాన్ని సందర్శించలేదు. నిందితులను అరెస్టు చేయకపోవడంతో వారు దళిత బాధితులను బెదిరిస్తున్నారు. నిందితుల నుండి బాధితులకు ప్రాణహాని ఉన్నది కావున వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బాధితులకు ఏమైనా జరిగితే దానికి పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందని వనపర్తి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కి విజ్ఞాపన లేఖలు ఇచ్చి బాధితులకు రక్షణ కల్పించి, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.చక్రవర్తి, గన్నవరపు సరోజన, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గౌరగళ్ల కృష్ణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు ఈ గోవిందు, ఎస్ లక్ష్మయ్య, ఎర్రమోహన్ కృష్ణ, దళిత బాధితులు సైదమ్మ, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ

- సపాయి అన్న - సలాం అన్న
- దళిత అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షులు వనపర్తి డి.రవిప్రసాద్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు తలపెట్టిన పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా సపాయి అన్న – సలాం అన్న అంటూ పారిశుద్ధ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ నటిస్తా ఉంది, రెక్కాడితే గాని డొక్కాడని పరిశుద్ధ కార్మికులు నిత్యజీవితంలో వారి ఆరోగ్యాలను ఫణంగాపెట్టి మోరీలు, మురికి కుప్పలను శుభ్రంచేస్తూ ప్రజల ఆరోగ్యాలను రక్షించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు, వీరే కనుక రెండు మూడు రోజులు విధులకు హాజరు కాకపోతే పట్టణ ప్రగతి కాదు కదా కలరా, మసూచి, మలేరియా వంటి రోగాలతో గత్తర తగిలిపోతుంది మన పట్టణం, ఇంతటి సాహసోపేతమైన వృత్తిలో కొనసాగుతున్నా చాలీచాలని జీతాలతో ఆర్థికంగా, ఆరోగ్యంగా, మానసికంగా కుమిలిపోతున్నారు, ఏసీలో కూర్చుండే ఉద్యోగులకు లక్షల జీతాలు, మురికి కుప్పలతో పోరాడుతున్న కార్మికులకు చాలీచాలని జీతాలు ఇది ముమ్మాటికి శ్రమ దోపిడే, నిజంగా ప్రభుత్వానికు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులందరికీ 50 వేల రూపాయల జీతం ఇస్తూ వారిని రెగ్యులరైజ్ చేసి అసెంబ్లీలో క్యాబినెట్ ఆమోదంతో చట్ట సవరణ చేసి జీవో అమలు చేయాలి అని అన్నారు.

## ఘనంగా పట్టణ ప్రగతి వేడుకలు

**పెబ్బేరు, జూన్ 16(తీన్మార్ న్యూస్) :**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంతో పట్టణాలు, ఎంతో పురోగతి సాధించాయని మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ కొనియాడారు. పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మహనీయులకు నివాళులర్పించి మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు పట్టణ ప్రగతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రగతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి ప్రసంశ పత్రాలు అందజేశారు. మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలు, పట్టణ పారిశుధ్యం, పచ్చదనం గణనీయంగా మెరుగుపడిందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు,మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్,సువర్ణ వెంకట రాములు, గోపిబాబు, రామకృష్ణ, ఎల్లస్వామి, చిన్న ఎల్లారెడ్డి, అశ్విని సత్యనారాయణ, పద్మ వేణు యాదవ్, సుమతి ఎల్లయ్య యాదవ్, ఏఈ రమేష్ నాయుడు, మేనేజర్ గణేష్ బాబు, వైద్యఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా వంగ రవి యాదవ్ నియామకం

**ములుగు, జూన్ 16 (తీన్మార్ న్యూస్):**

శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క హాజరయి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా వంగ రవి యాదవ్ ని నియమించాలని ఆదేశాలు జారీ చేయగా వెంటనే జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భముగా ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం వంగ రవి యాదవ్ కి బీసీ సెల్ జిల్లా అధ్యక్ష పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలియజేశారు. అలాగే నూతనంగా ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన వంగ రవి యాదవ్ కి అభినందనలు తెలుపుతూ, అలాగే వారిని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్దత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, వారి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాటాలు చేపట్టి పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి కృషి చేయాలని కోరుచున్నానని ఈ సందర్భముగా తెలియజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన వంగ రవి యాదవ్ మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని కార్యకర్తలకు అందరికి అందుబాటులో ఉండి, కార్యకర్తల కష్ట, సుఖాలలో పాలు పంచుకుంటూ, ప్రజా సమస్యలపై నాయకులు, కార్యకర్తల సహాయ, సహకారాలతో నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిదంగా నన్ను ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించడనికి కృషి చేసిన ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే దనసరి సీతక్కకి, నన్ను నమ్మి నాకు ఈ పదవిని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషాకి మరియు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలందరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, చింతనిప్పుల బిక్షపతి, గందే శ్రీను, ఒజ్జల లింగయ్య, గుండేబోయిన రమేష్, షకీల్, శ్యామ్, మౌలానా, జాఫర్, శంకర్, బోయిని రాజు, ఓంప్రకాష్, కనతల నాగేందర్ రావు, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, ముదురుకోళ్ల తిరుపతి తదితర కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# టైలరింగ్ ఉచిత కుట్టు శిక్షణ





- పూర్తి చేసిన మహిళలకు కుట్టుమిషన్లు సర్టిఫికెట్లు
- అందజేసిన నేషనల్ అకాడమీ ఆఫ్ క్షన్‌ట్రక్షన్స్
- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గద్వాల్ మహేష్
- ఏసిఎల్ మరియు ఏఎల్ఓ వేణుగోపాల్ కు కృతజ్ఞతలు
- నిర్వేన్ గ్రామ సర్పంచ్ విశ్వనాథం

**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 16(తీన్మార్ న్యూస్) :**

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి(కార్మిక శాఖ) వారి సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ క%శీ%ట్రక్షన్స వారిచే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 90 రోజుల (టైలరింగ్) ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు మరియు వృత్తి నైపుణ్య శిక్షణ15 రోజుల పాటు తీసుకున్నా కార్మికులకు జూన్ 16 శుక్రవారం రోజు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు ఇచ్చారని గ్రామ సర్పంచ్ విశ్వనాధం అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అధికారిగా వచ్చిన శ్రీ మహేష్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గద్వాల్ మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా పొందే ప్రయోజనాల గురించితెలుపుతూ అర్హులైన వారందరు లేబర్ కార్డు తీసుకోవాలని చెప్పారు. అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ విశ్వనాధం మాటాడుతూ శిక్షణ పొందిన వారికి అభినందనలు తెలుపుతూ ఇట్టి అవకాశం మా గ్రామానికి కల్పించిన ఏసిఎల్ మరియు ఏఎల్ఓ వేణుగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ, స్కూల్ కమిటీ చైర్మన్ నరేందర్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ నిజలింగప్ప, మండల భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు వెంకటయ్య, గ్రామ సంఘ అధ్యక్షులు నరసింహా, మాజీ అధ్యక్షులు వెంకటేష్, శిక్షకులు కవిత, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన





**పెబ్బేరు, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదేని వస్తువు కొనుగోలు చేసినప్పుడు దాని తూకం సరిగా ఉందా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలన్నారు. ఎలక్ట్రానిక్ కాంటాలో అయితే సంవత్సరానికి ఒకసారి, ఇతర కాంటాలో అయితే రెండు సంవత్సరాలకు ఒకసారి తూనికలు కొలతల శాఖ ముద్రలు తప్పనిసరిగా వేయించుకొని ఉండాలన్నారు. అంతేకాకుండా పెట్రోలు పోయించుకునేటప్పుడు కూడా కల్తీ ఏమైనా ఉందా అనే విషయాన్ని తెలుసుకోవాలనుకుంటే పెట్రోల్ పంపు లో ఫిల్టర్ పేపర్ తీసుకుని దానిపై ఒక చుక్క పెట్రోల్ వేసి దాని చుట్టూరా రౌండ్ గీసి కొంతసేపటి తర్వాత ఎలాంటి మరక లేకుండా ఆవిరి అయిపోతే స్వచ్ఛమైన పెట్రోల్ గా గుర్తించాలని కోరారు. నిత్యజీవితంలో తూనికలు కొలతల విషయంలో అప్రభాతంగా ఉండవలసిందిగా ఆయన ప్రజలకు సూచించారు.

# ఎస్ఎస్ కింగ్స్ చెస్ అకాడమీ ప్రారంభం

**సూర్యాపేట టౌన్, జూన్ 16(తీన్మార్ న్యూస్):**



పట్టణంలో విద్యార్దులకు చెస్ ఆటలో మెళకువలు నేర్పడానికి ఎస్ ఎస్ కింగ్స్ చెస్ అకాడమీ ఏర్పాటు చేయడం హర్షణీయమని కల్నల్ సంతోష్ బాబు తండ్రి బిక్కుమళ్ల ఉపేందర్ అన్నారు. సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సమీపంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ కింగ్స్ చెస్ అకాడమీ ని ఆయన శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనేక సంవత్సరాల నుండి చెస్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్దులకు చెస్ ఆటలో శిక్షణ ఇస్తున్న సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అకాడమీ ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. చెస్ అకాడమీ ద్వారా సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి ప్రతిభావంతులను తయారుచేయడమే తన లక్ష్యమని చెస్ అకాడమి నిర్వాహకులు సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ సాయికుమార్, కవిత, హైమవతి, లింగారెడ్డి, మురళి, ఎల్లయ్య, రాము, సైదులు, లాలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డిలో ఏదుల పంప్ హౌస్ రెడీ

- డ్రైరన్‌కు సిద్ధమవుతున్న ఏదుల పంప్ హౌస్
- ఏదుల పంపింగ్ స్టేషన్ వద్ద గల 400 కేవీ విద్యుత్ స్టేషన్ ఛార్జ్





**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 16 (తీన్మార్ న్యూస్):**

డిండి 400 కేవీ నుండి ఏదుల 400 కేవీ వరకు నిర్మించిన 60 కిలోమీటర్ల విద్యుత్ లైన్ ఛార్జ్ దీంతో ఏదుల డ్రై రన్ కు మార్గం సుగమం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఇటీవల ఏదుల పంపింగ్ స్టేషన్ సందర్శించి పనుల పురోగతిని సమీక్షించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యదర్శి స్మిత సబర్వాల్, ఇంజనీర్లను అభినందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలకఘట్టానికి రంగం సిద్దమయింది. ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఇటీవల వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సీఎం సెక్రటరీ స్మితా సబర్వాల్ ఏదుల పంపింగ్ స్టేషన్ ను సందర్శించి జులై ఆఖరు నాటికి నీరందించేలా ఏదుల పంపులు సిద్దం చేయాలని ఆదేశించారు. దీంట్లో బాగంగా శుక్రవారం ఏదుల పంపింగ్ స్టేషన్ దగ్గర నిర్మించిన 400 కేవీ సబ్ స్టేషన్ ను ఛార్జి చేశారు. దీంతో పాటు డిండి 400 కేవీ సబ్ స్టేషన్ నుంచి ఏదుల పంపింగ్ స్టేషన్ వరకు నిర్మించిన 60 కిలో మీటర్ల ట్రాన్స్ మిషన్ లైన్ ను కూడ చార్జి చేశారు. దీంతో ఏదుల పంపింగ్ స్టేషన్ పంపులను నడపటానికి మార్గం సుగమం అయింది. ఈ నేపథ్యంలో త్వరలో ఏదుల పంప్ హౌస్ లో పంప్ ల డ్రై రన్ నిర్వహిస్తామని నీటి పారుదల శాఖ సిఇ హమీద్ ఖాన్ వెల్లడించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫోన్‌లో ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో సీఈ శ్రీరాం నాయక్, సీఈ లతా వినోద్, ఎస్ఈలు విజయ బాస్కర్ రెడ్డి, మానిక్య రావు, ఈఈలు, రాము, రవీందర్, మహేందర్ రెడ్డి, హరి ప్రసాద్, డీఈలు, సత్యనారాయణ గౌడ్, దశరథ్, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత గొప్ప మనసు చాటుకున్న బిఆర్ఎస్

- రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్
- బాధితుడికి 10,000 వేల రూపాయలు అందజేత

**ఇబ్రహీంపట్నం, జూన్ 16(తీన్మార్ న్యూస్):**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లోని పసుమముల గ్రామంలో నల్ల రాజు అనే యువకుడు అనారోగ్యంతో తన రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అవ్వడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ అతని పరామర్శించి వైద్య ఖర్చులకు రూ.10000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతు నల్ల రాజు కుటుంబానికి ఆర్థిక చేయూత అందించేందుకు తనవంతుగా సహాయం చేశానని, రాబోయే రోజుల్లో కూడా నా సేవా కార్యక్రమాలు ఇలాగే నిరాటంకంగా జరుపుతానని నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని క్యామ మల్లేష్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు సిద్దెంకి కృష్ణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇదమల్ల బలరాం, మాజీ కౌన్సిలర్స్ గౌని భాస్కర్ గౌడ్, పాడి జంగయ్య, గోవర్ధనం ప్రవీణ్, మాడ్గుల వెంకటేష్ గౌడ్, మోడేపు సత్యనారాయణ, జోర్క రాము ముదిరాజ్, చిట్టీ నవీన్ గౌడ్,పృథ్వి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పాపిరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మల్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి తండ్రి చల్లా పాపిరెడ్డి 15 జూన్ రాత్రి స్వర్గస్తులైనారు. వారి మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం రోజు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

- 311 రోజుకు చేరుకున్న రిలే దీక్ష
- వివిధ గ్రామాల నుండి పెరుగుతున్న మద్దతు



**రాజపేట, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని 311 వ రోజుకు రిలే దీక్ష చేరింది. రోజురోజుకు దీక్షకు మద్దతు పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు వివిధ గ్రామ ప్రజలు దీక్ష శిబిరంలో, మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పురం గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, చల్లురి చిన్నపోచయ్య, కొన్నేపోచయ్య, కలకుట్ల చిన్న వెంకటేశం, బండరీ రాజు, బోగ పాండు, గుజ్జ రాంచంద్రం, తుంగ బాలరాజు, కలకుట్ల కొమురయ్య, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, కటకం గణేష్, గణపురం నర్సింహులు, బల్ల బాలరాజు, లెల్లెపటి పాపిరెడ్డి, ఎండీ హుషేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్ పాము సత్తయ్య, ఆడెపు శ్రీశేలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**మోట కొండూర్, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎన్ ఎం ఎం ఎస్ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు కె.రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ మెరిట్ కం స్కాలర్షిప్ కు అర్హత సాధించిన విద్యార్థులను ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులను అభినందించినారు. ఇట్టి విద్యార్థులు ఐదు సంవత్సరాల పాటు 12,000 రూపాయలు స్కాలర్షిప్ రూపంలో పొందుతారని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేసినటువంటి ఉపాధ్యాయుడు సంగు శ్రీనివాస్ ను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జేవై దానయ్య, ఆచంట భాగ్యశ్రీ, కృష్ణయ్య, సత్యనారాయణ, అబ్సల్ ఉన్నిసా, సుల్తానా, సంగు శ్రీనివాస్, పురుషోత్తం, విశ్వరూపం, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలలో గజ్వేల్ నియోజకవర్గ యువత పాల్గొనాలి

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

**గజ్వేల్, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

ఈరోజు గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జులై 2వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలలో 16 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులంతా విద్యార్థినీ విద్యార్థులు అంతా ఈ పోటీలలో పాల్గొని విలువైనటువంటి లాప్టాప్ స్మార్ట్ ఫోన్ ట్యాబ్ ఎలక్ట్రికల్ స్కూటీ వంటి విలువైనటువంటి బహుమతులు గెలుపొందాలని విద్యార్థులకు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీల గురించి అవగాహన కల్పించాలని గజ్వేల్ నియోజకవర్గం బ్లాక్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఓ బి సి సెల్ నాయకులతో సమావేశంలో వివరించారు.



# ఘనంగా పట్టణ ప్రగతి వేడుకలు





**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 16 (తీన్మార్ న్యూస్) :**

వనపర్తి పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ కే.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ సిబ్బంది, అధికారులు, ప్రజలతో కలిసి గాంధీ చౌక్ వరకు బోనాలు, బతుకమ్మలు, బ్యాండ్ బాజాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మాట్లాడుతూ వనపర్తి పట్టణం గతంతో పోల్చుకుంటే ఎన్నో అభివృద్ధి పనులు జరిగి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేడు పట్టణం ఇంత పరిశుభ్రంగా ఉండటానికి కారణం ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తో పాటు సఫాయి కార్మికులు, మున్సిపల్ సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. అందుకే ఈరోజు కమాటి, స్వీపర్ లకు పాదాలు కడిగి పాదపూజ చేసి సన్మానం చేసుకోవడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు పిల్లలకు ఉన్నత విద్యలు చదివించాలని అందుకు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధితో పాటు ఇక్కడి పేద ప్రజలకు ఉపాధి కల్పించడం చాలా అవసరమని అందుకు మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మన దగ్గర ఉన్న వనరులను ఉపయోగించుకుని బ్యాంకర్లతో మాట్లాడి కొత్త పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులకు ఇప్పుడు ఉన్న పరిస్థితులకు చాలా తేడాలు ఉన్నాయని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ మున్సిపల్ సిబ్బంది మనస్ఫూర్తిగా పనిచేసే వనపర్తి పట్టణాన్ని పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్దరంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముందు చూపుతో ఆలోచించి వనపర్తి పట్టడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంతో పాటు అవసరమైన నిధులు తీసుకొచ్చారని అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ చట్టం 1965 ను ప్రస్తుత పరిస్థితి కు అనుగుణంగా మార్పులు చేతులు చేసి 2019 కొత్త చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త చట్టం వచ్చాక ప్రజలకు రోజువారి అవసరాలకు ఎలాంటి మౌలిక అవసరాలు ఉంటాయో వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, విద్యుత్తు పారిశుధ్యం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యవసర వస్తువులు, కూరగాయలు ఒకే చోట సమీకృత మార్కెట్లో నాణ్యమైనవి దొరికే విధంగా సమీకృత మార్కెట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రజలకు సమయం ఆదా అయి సకాలంలో ఇతర పనుల పై దృష్టి సారించేందుకు వీలు దొరుకుతుందన్నారు. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్లాస్టిక్ ను వాడకుండా వాటిని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఉదయాన్నే చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు తడి పొడి చెత్తను వేరుచేసి త్వరగా అందించి సహకరించాలన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి రోజువారిగా సిద్ధమైన నీరు అందించేందుకు బోగపల్లి తాండ వద్ద కొత్తగా డబ్ల్యూటీపి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే 15 రోజుల్లో పూర్తయి ప్రతిరోజు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్న అన్నారు. ప్రజలు నీటిని ఇష్టం వచ్చినట్టు వృధా చేయకుండా జలవనరులను కాపాడుకోవాలని సూచించారు. వనపర్తి పట్టణానికి నలువైపుల ఉన్న రోడ్లను విస్తరించడం కొరకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన సేవలను ఇంటి వద్ద నుండి పొందే విధంగా ఆన్లైన్ సేవలు విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు రాబోయే రోజుల్లో మరింత మెరుగ్గా పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాబోయే కాలంలో వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వనపర్తి పట్టణంలో ప్రస్తుతం సాధించిన అభివృద్ధి, గత ప్రభుత్వం లో ఉన్న తేడా పై స్పష్టత ఇచ్చారు. అంతకు ముందు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి వనపర్తి పట్టణ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సఫాయన్నా – సలామన్న అని వల్లయ్య, కామాటి, చంద్రమ్మ స్వీపర్ లను పాద పూజ చేసి సన్మానం చేశారు. పొద్దు ఎల్లక ముందే విధులగుండా రోడ్లు ఉడుస్తు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారు అని సలాం చేశారు. ఆర్డీవో పద్మావతి, తహాశీల్దార్ రాజేందర్ గౌడ్, కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, అందరూ కౌన్సిలర్లు, సింగిల్ విండో అధ్యక్షుడు మాధవరెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు, సిబ్బంది సఫాయి కర్మచారిలు, తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నాప్ కథ వెనుక

**విశాఖపట్టణం, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

విశాఖలో వైసీపీ ఎంపీ భార్యాపిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. ప్ర ముఖ ఆడిటర్, మాజీ స్మార్ట్ సిటి చైర్మన్ జీవీతో పాటు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు చందు, భార్య జ్యోతి కిడ్నాప్ అయ్యారు. ఈ విషయం క్షణాల్లో మీడియాలో వైరల్ అయ్యింది. రంగంలోకి దిగిన పోలీసులు క్షణాల్లో ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్ ఆచూకీని కనుగొన్నారు. కిడ్నాపైన ముగ్గురూ క్షేమంగా ఉన్నారని ఎంపీ తెలిపా రు. విశాఖ-ఏలూరు రోడ్డులో ఎంపీ భార్య, కుమారుడి ఆచూకీని పోలీ సులు కనుగొన్నారు.కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కిడ్నాప్‌నకు ముగ్గురు వ్యక్తులు పాల్పడినట్టు పోలీసులు చెబుతున్నారు. ఈ ముగ్గురిలో రౌడీషీటర్ హేమంత్ కీలకంగా వ్యవహ రించినట్టు తెలిపారు. హేమంత్‌పై గతంలో పలు కిడ్నాప్ కేసులు న మోదు అయ్యాయి. కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ వీజారెడ్డిని హత్య చేసి న కేసులో హేమంత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కిడ్నాప్ అనంత రం రూ.50 కోట్లు డిమాండ్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం హైదరా బాద్‌లో ఉన్న ఎంవీవీ విషయం తెలియగానే హుటాహుటిన వైజాగ్‌కు బయలుదేరారు.ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే కిడ్నాపర్లలో ఒకరైన హేమంత్ కు నేర చిట్టా ఉంది. రియల్టర్ ను కిడ్నాప్ చేసిన కేసులో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హేమంత్ అరెస్ట్ చేశారు. వైసీపీ ఎంపీ, భార్య కిడ్నాప్ కేసులో కూడా మూలాలు రియల్ ఎస్టేట్ తగాదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడి వివా హం ఇటీవలే జరిగింది తనకంటూ ప్రైవసీ కావాలనే ఉద్దేశంతో ఓ పెద్ద ఇల్లు నిర్మాణం చేపట్టి కుమారుడికి గిఫ్టుగా ఇచ్చాడు ఎంపీ. అ నతి కాలంలోనే వ్యాపారంలో అగ్రస్థానంలో నిలిచిన ఆ పార్లమెంటు సభ్యుడు కుమారుడ్ని కిడ్నాప్ చేస్తే ఇంకేముంది మనం అడిగిందంతా ఇస్తారు ఇక మన సినిమా మారిపోతుందనుకున్నాడు కిడ్నాపర్ హేమ ంత్. కానీ చివరికి డామిట్ కథ అడ్డం తిరిగింది అనుకోవాల్సి వచ్చిం ది. ఎంపీ కుమారుడు .. విడిగా ఉంటున్నారని తెలుసుకున్న హేమం త్.. ఆలస్యం చేయకుండా గత కొద్ది రోజులుగా ఎంపీ కుమారుడు నివసిస్తున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించాడు. ఆ ఇంట్లో ఒక్కడే ఉం టున్నాడన్న విషయాన్ని తెలుసు కున్న కిడ్నాపర్ ముందుగా ఎంపీ కొ డుకు కిడ్నాప్ చేసేందుకు సిద్ధం అయిపోయాడు ఈ కిడ్నాప్ లో పోలీ సుల ఊహకందని విధంగా ఎవరినైతే కిడ్నాప్ చేశారా వారింట్లో పై 48 గంటలు కిడ్నాపర్ వాళ్లతో పాటు ఉన్నాడు. నిత్యం పర్యాటకులు అదే రోడ్లో తిరిగే అందమైన సముద్రానికి అతి దగ్గరలో ఎంపీ కుమా రుడు శరత్ ఇల్లు ఉంది. ఇంట్లో శరత్ ఒక్కడే ఉన్నాడని గ్రహించిన కిడ్నా పర్లు మంగళవారం ఉదయమే ఆ ఇంట్లోకి ప్రవేశించారు. శరత్‌ని తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఫోన్లలో ఇతరులకు అందుబాటులో ఉండేలా చూశారు. ఒక్కడినే కిడ్నాప్ చేస్తే మనము డిమాండ్ చేసిన డబ్బు ఎంపీ ఇవ్వడేమో అనే అనుమానం తో ఎంపీ భార్య జ్యోతిని కూడా కిడ్నాప్ చేసేందుకు మరో ఎత్తుగడ వేశాడు. ఎంతో చాకచక్యంగా కొడుకుతోనే తల్లిని అదే ఇం ట్లోకి పిలిపించుకున్నాడు. తల్లి జ్యోతి ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత ఆమెను కూడా నిర్బంధించారు. ఆమెకి వస్తున్న ఫోన్లు కూడా మాట్లా డించే అవకాశాన్ని కల్పించారు ఎ వరికీ అనుమానం రాకుండా గత రెండు రోజులుగా ఎప్పుడు మాదిరిగానే ఎంపీ ఎంవీవి సత్యనారాయణ కొడుకు శరత్, భార్య జ్యోతి తో ఫోన్లు మాట్లాడుతూనే ఉన్నారు . అ యితే బుధవారం జీవికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎంపీ సత్యనారాయణకు అనుమానం వచ్చింది. కనీసం తర్వాత అయినా రిప్లై ఇస్తారు కదా ఇవ్వలేదు ఏంటి అని ఆలోచనలో పడ్డ ఎంవివి సత్య నారాయణ అదే తడువుగా పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఎంపీ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు జీవి ఫోన్ ట్రాక్ చేశారు అప్పటికే భీమిలి మండలంలో ఉన్నట్లు కనుక్కున్నారు. ఇక సిపి త్రివిక్రవర్మ ఆదేశాలతో ముగ్గురు డిసిపిలు 15 టీములుగా విశాఖలో జల్లెడ పట్టారు. వారు పయనిస్తున్న కారును వెంబడించి ఛేజ్ చేసి పట్టుకు న్నారు. ఎంవివి భార్య కొడుకును జీవిని సురక్షితంగా విశాఖ తీసు కొ చ్చారు . వీరితో పాటు నిందితులను కూడా విశాఖ కమిషనరేట్ కు తరలించారు . కిడ్నాపర్లు ఎంవివి సత్యనారాయణ కుమారుడు శరత్ కు ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు పై చేయి చేసుకున్నట్లు తెలు స్తోంది.అధికార పార్టీ ఎంపీ కుటుంబానికే రక్షణ లేకుంటే సామాన్యు లకు రక్షణ ఎక్కడ అని పలువురు చర్చించుకుంటున్నారు.

# రైతుల కష్టాలు ఈ ప్రభుత్వానికి కన్పించడం లేదా

- యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు



**యాచారం, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

రైతుల వడ్లను సకాలంలో కొనలేని, రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని ఈ ప్రభుత్వానికి దశాబ్దా వేడుక జరుపుకొనే అర్హత లేదని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు అన్నారు. రైతు దినోత్సవ పేరిట గ్రామాల్లోకి వెళ్లిన అధికారులకు రైతుల ఆందోళన కనిపిస్తాలేదా అంటూ ప్రశ్నించారు. వడ్లు కొనడం లేదు, రైతులకు రుణమాఫీ చేయకుండానే ఈ ఉత్సవాలు ఏంటి అని మండిపడ్డారు. లారీలు కొనుగోలు కేంద్రాల్లోకి వస్తలేవు, రైస్ మిల్లులకు వెళ్లిన లారీలు దిగుమతి అవడం లేదు. ముందు ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు ఏడుస్తుంటే పాలకులు పండగలు చేసుకుంటారా, రైతుల పక్షపాతి ప్రభుత్వం అంటూనే,ఈ కక్ష సాధింపు దేనికోసం అంటూ ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులను పట్టించుకోకుండా దశాబ్ది ఉత్సవాలు జరుపుడు ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు.

# ఇబ్రహీంపట్నంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆఫీసులో జాతీయ జెండా ఆవిష్కరణ
- మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు




**ఇబ్రహీంపట్నం, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

బాలాజీ గార్డెన్ గార్డెన్ లో నిర్వహించిన తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన మున్సిపల్ రంగం ఎన్నో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులను సొంతం చేసుకుంది తెలంగాణ రాష్ట్రం. సీఎం కేసీఆర్, కేటీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి ప్రతి పల్లెకు, ప్రతి పట్టణానికి వేగంగా అడుగులు వేస్తున్నది.ఒకవైపు వైద్య, విద్య మరో వైపు, ప్రజలకు నాణ్యమైన మున్సిపల్ సేవలను చేరువ చేస్తున్నది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ 80 లక్షల రూపాయల లోన్ సాంక్షన్ కావడం జరిగింది, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, ఎమ్మార్వో, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్స్ చేతుల మీదగా 80 లక్షల రూపాయలు అందజేశారు. వినూత్న పథకాలతో అన్ని ప్రాంతాలలో సకల సదుపాయాలు మెరుగుపరిచి పల్లె, పట్టణాలలో తెలంగాణను విప్లవాత్మకమైన దిశలో ముందుకు నడిపించడం సీఎం కేసీఆర్ సాధ్యం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమములో కమిషనర్ మమ్మద్ యూసఫ్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి ఆధ్వర్యంలో, ఎమ్మార్వో రామ్మోహన్, డిఎంహెచ్ఓ శాంతి శ్రీ, కౌన్సిలర్లు నీలం శ్వేతా బాలు, నీళ్ల భాను గౌడ్, యాచారం సుజాత రవీందర్, నల్లబోళ్ళు మమత శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ జ్యోతి వెంక రెడ్డి, కసరమౌని పద్మ మల్లేష్ యాదవ్, కొండ్రు శ్రీలత రాంబాబు, ఆశ వర్కర్లు, ఇతర ప్రజా పతినిధులు, సీనియర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లాలో కెటిఆర్ పర్యటన

- ఒక్కరోజు ముందే ఎస్ఎఫ్ఐ నాయకత్వాని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించండి: ఎస్ఎఫ్ఐ

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 16(తీన్మార్ న్యూస్):**

హన్మకొండ జిల్లాలో ఈ నెల 17న ఐటి మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ఒకరోజు ముందే ఎస్ఎఫ్ఐ నాయకత్వాని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లో నిర్బందించడాన్ని మేథావులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్ కోరారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని, కాకతీయ యూనివర్శిటీలో హస్టల్స్, మెస్, సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్న నాయకత్వాని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజంగా విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే పర్యటనలు సందర్భంగా భయపడి పోలీసులతో ఎందుకు ముందస్తు అరెస్టు చేయిస్తున్నారని ప్రశ్నించారు. అమ్మాయి అని కూడా చూడకుండా పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో నిర్బందించడం దుర్మార్గం అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తాన, మరియు జిల్లా నాయకత్వాని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# పెరిక కులస్తులకు లక్ష రూపాయల రుణం వర్తించదా

● చింతం వేణు



రాజాపేట, జూన్ 16(తీన్మార్ న్యూస్):

ప్రభుత్వం బిసి కులస్తులకు లక్ష రూపాయల రుణం అందించే పథకం పెరిక కులస్తులకు ఎందుకు వర్తించడం లేదని రాజాపేటకు చెందిన పెరికకుల సంఘం నాయకులు చింతం వేణు ప్రశ్నించారు. శుక్రవారం రాజపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో 8 గ్రామాల్లో పెరిక కులస్తులు జీవిస్తున్నారని ఆయన వివరించారు. పెరిక కులస్తులపై అంత చిన్నచూపు తగదన్నారు. ఎర్కా కులస్తులు ప్రజాప్రతినిధులుగా ఉన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. బొడగుండు వెంకటేశ్వర్లు, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ తో పాటు పలువురు రాష్ట్రస్థాయి నాయకులు ఉన్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా లక్ష రూపాయల రుణ మంజూరిలో పెరిక కులస్తులను కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో లంచం అడిగిన తహసిల్దార్

- కక్కుర్తి అధికారిపై చర్యకు డిమాండ్



యాదగిరిగుట్ట, జూన్ 16(తీన్మార్ న్యూస్):

యాదగిరిగుట్ట కార్యాలయంలో తహశీల్దార్ శోభన్ బాబు నేరుగా రైతులని లంచం అడిగిన విషయం గురువారం బయటపడింది. ఇద్దరు వ్యక్తులు అర ఎకరం చొప్పున భూమి రిజిస్ట్రేషన్ చేసుకోగా అందుకు సంబంధించిన పాస్ పుస్తకాల కోసం కార్యాలయానికి వెళ్ళగా స్వయంగా ఎమ్మార్వో శోభన్ బాబు రూ.5000/- రూపాయలు కావాలని డిమాండ్ చేసిన విషయం వీడియో ద్వారా బయటపడింది. అన్ని పత్రాలు కార్యక్రమాంగానే ఉన్నాయని చెప్పినప్పటికీ ఫోటో కాల్ ఖర్చులు ఉంటాయని సమాధానం చెప్పారు. కొద్దిసేపటి తర్వాత తప్పని పరిస్థితుల్లో పాస్ పుస్తకాలు అందజేశారు స్వయంగా తాసిల్దార్ బహిరంగంగా డబ్బులు అడగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని రైతులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు స్వీకరించిన పేట మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్



సూర్యాపేట టౌన్, జూన్ 16(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపాలిటీకి వచ్చిన రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు, సేవా పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ పి రామానుజుల రెడ్డి లు, ఐటి పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవములలో భాగంగారాష్ట్ర స్థాయిలో సూర్యాపేట మున్సిపాల్టీకి పట్టణ ప్రగతి క్రింద తెలంగాణ ఉత్తమ సేవ పత్రం మరియు అవార్డును సూర్యాపేట మున్సిపాల్టీకి రావడం జరిగింది. సూర్యాపేట మున్సిపాల్టీలో ప్రజల సౌకర్యార్థము నిర్మాణము చేసిన ఇంటిగ్రేడెడ్ వెజ్ -నాన్ వెజ్ మార్కెట్, స్మశాన వాటికలు, వైకుంఠ రథములు ఏర్పాటు చేసినందున శుక్రవారం రోజున హైద్రాబాద్ నందు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు నుండి మున్సిపల్ ఛైర్మెన్, కమీషనర్ లు సన్మానము మరియు అవార్డు ను స్వీకరించారు. మరియు పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కంపర్చినందుకు గాను పారిశుధ్య కార్మికురాలు నకిరేకంటి సువార్త కు రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చింది. సూర్యాపేట మున్సిపాలిటీ పట్టణ ప్రగతిలో రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఘనంగా నాగలక్ష్మీ జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తాటిపాముల నాగలక్ష్మి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, తాటిపాముల జగన్ మోహన్, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు తంతెనపల్లి సుజాత, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సఫాయిలు మీకు సలాం











- పురపాలికల స్వచ్ఛత లో సఫాయిల పాత్ర కీలకం
- వారి శ్రమతోటే పేటకు అవార్డుల పంట
- అభివృద్ధిని అడ్డుకున్నోళ్లే అపనిందలు మోపుతున్నారు
- రహదారుల విస్తరణకు కేసులతో అడ్డుకున్నారు
- కలెక్టరేట్ ను అడ్డుకున్నది వారే
- మినీ ట్యాన్క్ బండ కు అడ్డుపుల్లలే
- అయినా అవాంతరాలను అధిగమించాం
- పట్టణాన్ని సుందరికరిస్తున్నాం
- 52 గంటల్లో రహదారుల విస్తరణను పూర్తి చేసుకున్నాం
- పేట పురపాలికకు అవార్డులు పట్టణ ప్రగతికి దిక్సూచి
- ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ప్రారంభించిన పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి కార్యక్రమం
- అద్భుతమైన ప్రగతితో అభివృద్ధి పథం లోకి
- మంత్రి జగదీష్ రెడ్డి
- సూర్యాపేటలో ఘనంగా రాష్ట్రవతరణ దినోత్సవ వేడుకలు
- వినూత్నంగా నూతన మహాప్రస్థానంలో పట్టణ ప్రగతి సంబురాలు
- అట్టహాసంగా నూతన మహాప్రస్థానంప్రారంభం
- పట్టణంలో భారీ ర్యాలీ,బతుకమ్మ, కోలాటం,కళాకారుల ప్రదర్శనలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 16(తీన్మార్ న్యూస్):

సాఫాయిలు మీకు సలాం చేస్తున్నా. పట్టణాభివృద్ధిలో మీ పాత్ర కీలకం. మీరు అందిస్తున్న సేవలతోటే సూర్యాపేట పురపాలక సంఘం రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అవార్డులను అందుకుంది. అందులో మీ శ్రమ మీ సేవాతత్పురత దాగి ఉంది అంటూ రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పురపాలక సంఘాలలో పని చేస్తున్న సఫాయి కార్మికులకు కితాబిచ్చారు. రాష్ట్రవతరణ దినోత్సవ శతాబ్ది వేడుకలలో బాగంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలో నూతనంగా ప్రారంభించిన మహాప్రస్థానంలో వినూత్నంగా జరిగిన పట్టణప్రగతి సంబరాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్ట్ కిశోర్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ రామంజుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి జగదీష్ రెడ్డి నూతనంగా నిర్మించిన మహాప్రసస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు పట్టణాభివృద్ధిలో ప్రధాన భాగస్వామ్యం సఫాయి కార్మికులది ఉందన్న వాస్తవాన్ని విస్మరించ రాదన్నారూ. వారి శ్రమకు గుర్తింపుగా సూర్యాపేట పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగినికి కరోనా సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అందుకు కొన సాగింపుగా శానిటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో పాటు విధుల్లో క్రమ శిక్షణకు గుర్తింపుగా మరి కొద్ది గంటల్లో హైదరాబాద్ లో రాష్ట్ర ఐటి మరియు పురపాలక శాఖామంత్రి కలువ కుంట్ల తారకరామారావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం అభినంద నీయమన్నారు. ఇప్పటికే సూర్యాపేట జాతీయ స్థాయిలో మూడు రాష్ట్ర స్థాయిలో ఒకటి పొందగా ఈ రోజు సాయంత్రం సూర్యపేట పట్టణంలో నూతనంగా నిర్మించి నేడు ప్రారంభించుకున్న మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ వెజ్%ఊ%నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుండి మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, కమిషనర్ రామంజుల్ రెడ్డి లు అవార్డులు అందుకోబోవడం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పట్టణ-ప్రగతి కి ఒక దిక్సూచి లాంటిదని ఆయన తేల్చిచెప్పారు. నేడిక్కడ నిర్మించిన మహాప్రస్థానం భవిష్యత్ తరాలకు ఒక ఐకాన్ గా నిలబడుతుందన్నారు. అద్దె ఇళ్లలో ఉంటూ ఆ ఇంట్లో మరణాలు సంభవించినప్పుడు పడే బాద వర్ణనాతీతం గా ఉంటుందన్నారు. అటువంటి వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే ఈ మహాప్రస్థానం లో ఏక కాలం లో వేరు వేరు గా రెండు కుటుంబాలు అపరకర్మలు చేసుకునేందుకు వెసులుబాటుగా అన్ని సౌజర్యాలతో రెండు పోర్షన్లు నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అదే సమయంలో పట్టణాభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అభివృద్ధిని ప్రత్యక్షంగా, పరోక్షంగా, కోర్టుల ద్వార అడ్డుకున్న శక్తులే ప్రభుత్వంపై అపనిందలు మోపుతున్నారని ఆయన దుయ్యబట్టారు. అటు రహదారుల విస్తరణ ఇటు మినీ ట్యాన్క్ బండ నిర్మాణాలను కోర్టు ద్వారా అడ్డుకున్నా అవాంతరాలను అధిగమించి మినీ ట్యాన్క్ బండ నిర్మాణం పూర్తి చెయ్యడమే గాకుండా ఇప్పుడదోక పర్యాటక కేంద్రంగా బాసిల్లుతుందన్నారు. అంతే కాదు అభివృద్ధి నిరోదకులు కోర్టు ద్వారా అడ్డుకుంటే అడ్డును అధిగమించి రికార్డు సమయంలో అంటే 52 గంటల్లో రహదారుల విస్తరణను పూర్తి చేశామన్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడమే కాదు, ఇక్కడి ప్రజలు బోటు నెక్కలానే కోరిక గూడ తాజాగా ప్రారంభించిన బోట్లలో తీర్చమాన్నారు. ఈ రోజు ఇక్కడ రాష్ట్రవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాము అంటే తొమ్మిది ఏళ్ళల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలే కారణమన్నారు. తెలంగాణ వస్తే ఎమోస్తుంది అని ఇప్పటికి అక్కడక్కడా వాగే మూరు?లకు జిల్లా కేంద్రంగా మారిన సూర్యాపేట అక్కడ నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ భవనాల సముదాయం,సూర్యపేట పట్టణం ప్రవేశంతో నిర్మించిన మెడికల్ కలశాల కాళేశ్వరం నుండి పెన్ పహాడ్ మండలం రావి చెరువు వరకు 380 కిలో మీటర్ల దూరం నుండి పారుతున్న సాగు నీరు అని మొహం మీద చెంప చెల్లుమనిపించేలా ఉండాలి అన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ సంగతి కళ్లెదుటే సాక్షాత్కరిస్తున్నప్పుడు మనం చెప్పేది ఏముందదని 2014 కు పూర్వము పట్టణ ప్రజలకు మూసి కంపుకొడుతున్న నీటినుండి విముక్తి లభించిందని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ రామంజుల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెంది జంగా రెడ్డి కోల్పోవడం చాలా బాధాకరం

● మర్రి నిరంజన్ రెడ్డి



యాచారం, జూన్ 16(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేంది జంగారెడ్డి మరణ వార్త స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం రోజు మేడిపల్లి గ్రామానికి విచ్చేసి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకునీ కోల్పోవడం చాలా బాధాకరమని అతని లేని లోటు పూడ్చలేమని తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని దహన సంస్కారాలు అయ్యేవరకు అక్కడే ఉన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ పంచాయతీ కార్మికునిగా జాల మల్లయ్య



రాజాపేట, జూన్ 16(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర పంచాయతీ ఉత్తమ కార్మికునిగా రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మల్లయ్య ఎంపికై అవార్డు అందుకున్నారు. శుక్రవారం సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి వివరాలు తెలుపుతూ పంచాయతీ ప్రత్యేక కార్యదర్శి అడిషనల్ సెక్రెటరీ రవీందర్ రావు ద్వారా రాష్ట్ర పంచాయతీ కార్మికులు అవార్డు ప్రధానం చేశారని చెప్పారు. ఇట్టి అవార్డు జాల గ్రామపంచాయతీ చెందిన బొడ్డు మల్లయ్య కు ప్రధానం చేయడం జరిగిందని ఈ కార్యక్రమం రవీంద్ర భారతి హైదరాబాదులో నిర్వహించినారన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మంత్రులు దయాకర్ రావు జగదీశ్వర్ రెడ్డి అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజాపేట మండలం జాల గ్రామపంచాయతీ కార్మికునికి అవార్డు రావడం మండలానికి జిల్లాకే గర్వకారణమని పలువురు అన్నారు.

# గుట్ట తహశీల్దార్ సస్పెండ్..

- సిసిఎల్ఏ ఉత్తర్వులు జారీ
- లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడిన ఎమ్మార్వో




హైదరాబాద్(తీన్మార్ న్యూస్):

యాదగిరి గుట్ట తహశీల్దార్ గా పని చేస్తున్న శోభన్ బాబు డబ్బులకి కక్కుర్తి పడి రైతు దగ్గర నుండి లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడిన ఎమ్మార్వో విషయం పలు పత్రికలలో, సోషల్ మీడియా లో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే, ఇదే కారణం చేత ఈ అధికారి పై సిసిఎల్ఏ కార్యాలయం నుండి పూర్తి విచారణ చేయగా నిజానిజాలు విచారించగా వాస్తవం అని తేలడంతో ఎమ్మార్వో ను సస్పెండ్ చేస్తూ సిసిఎల్ఏ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఈ విధంగా రైతులను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని, డబ్బులు డిమాండ్ చేయడం, ఈ విదంగా అవినీతి అధికారులకి ఇలాంటి సస్పెండ్ లు కాకుండా శాశ్వతంగా తొలగిం చలని ప్రజల నుండి డిమాండ్ లు వెలుబడుతునవి.



## ముందస్తు... అడుగులు

విజయవాడ, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

తెలంగాణతో పాటు ముందస్తు ఎన్నికలు ఏపీకి కూడా జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. దానికి తగ్గట్లుగానే సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ .. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉండే అవకాశం ఉంది. ఏపీ కూడా కలిస్తే ఆరో రాష్ట్రం అవుతుంది. లేకపోతే పార్లమెంట్ ఎన్నికలతో పాటు మార్చిల మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. సీఎం జగన్ పార్లమెంట్ తో పాటు ఎన్నికలు జరిగితే తన పథకాల అజెండాగా ఓట్లు అడగలేమని.. అప్పుటు టాపిక్ మారిపోతుందన్న ఉద్దేశంలో ఉన్నారని చెబుతున్నారు. అందుకే అసెంబ్లీకి ప్రత్యేకంగా ఎన్నికలు జరగాలని.. అందుకోసం ఐదారు నెలల ముందు అయినా పర్వాలేదనుకుంటున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ తాను మంచి చేస్తేనే ఓట్లు వేయమని ప్రజల్ని అడుగుతున్నారు. ఐదేళ్లలో ప్రతీ ఇంటికి లబ్ది చేకూర్చానని చెబుతున్నారు. కొత్తగా ప్రకటించే పథకాలు ఏమీ ఉండవని.. మేనిఫెస్టోలో ఏమైనా కొత్తగా చెబుతారేమో తెలియదు కానీ. .ఎన్నికలకు ముందు ఎలాంటి జనాకర్షక పథకాలు ఉండవని ఇప్పటికే ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. కానీ ప్రస్తుతం అమలవుతున్న పథకాలు తమకు అందడం లేదని ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించారు. జగనన్న సురక్షా ద్వారా కొత్తగా పథకాల లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. రాలేదనుకున్న వారికి ఇస్తారు. ఇలా అసంతృప్తిని పూర్తిగా తగ్గించుకునే ప్రణాళికలన్నీ.. సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు పెద్దగా లేవు. ఆర్థిక లోటు భర్తీ కింద రూ. పది వేల కోట్లకుపైగానే కేంద్రం ఇచ్చింది. రూ. 30వేల కోట్లకుపైగా రుణ పరిమితి లభించింది. ఇప్పటి వరకూ రూ. ఇరవై వేల కోట్ల వరకూ రుణాలు తీసుకున్నారు. ఈ రుణాలతో కీలకమైన రైతు భ రోసా పథకానికి బటన్ నొక్కారు. నెలాఖరులో అమ్మఒడికి కూడా బటన్ నొక్కుతారు. ఆ తర్వాత పథకాలకు వేల కోట్లు అవసరం లేదు. అందుకే.. వీలైనంత వరకూ పార్టీ క్యాడర్ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేసి.. ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న విధంగానే తీసుకుంటే అప్పుల పరిమితి ముగి?పోతే ఆ తర్వాత నిధుల కోసం వెదుక్కోవాల్సి వస్తుంది. వచ్చే మార్చి నాటికి అవి చాలా ఎక్కువ అవుతాయి. ఆ సమయంలో ఎన్నికలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది వైఎస్ఆర్సీపీ వ్యూహకర్తల అంచనాగా చెబుతున్నారు. ఇప్పటికే ఉద్యోగులకు వారికి ఇవ్వాల్సిన హామీలను ఇచ్చి చల్ల బరిచారు. వారు సంతృప్తి చెందారా లేదా అన్న సంగతి పక్కన పెడితే... ఉద్యోగ సంఘాల నేతలు మత్రం జగన్ ను పొగిడారు. వారికి ఇచ్చిన హామీలను అరవై రోజుల్లో అమలు చేస్తామన్నారు. అంటే.. ముందస్తు కోసం అసెంబ్లీని రద్దు చేసే సమయం అని కొంత మంది విశ్లేషిస్తున్నారు. తమపై ఏ వర్గానికి ఇక అసంతృప్తి ఉందో చూసి..ఆయా వర్గాలను సంతృప్తి పరిచే ప్రయత్నాలు ఇప్పటికే చేస్తున్నారని అంటున్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా సీఎం జగన్ ముందస్తు కోసమేనని భావిస్తున్నారు.

## మారిన జనసేనాని స్వరం

కాకినాడ, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఆసక్తికరంగానే ప్రారంభమైంది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పవన్ ప్రసంగంలో ఆశావహ దృక్పథం కనిపిండి. గతంలో రణస్థలం, మచిలీపట్నం సభల్లో వైకాపాను ఓడించడమే తన లక్ష్యమని ప్రకటించారు. దీనికోసం ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటామని చెప్పారు. తనకు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదని చాలాసార్లు ప్రకటించారు. బుధవారం కత్తిపూడిలో జరిగిన బహిరంగ సభలో పొత్తుల గురించి జనసేనాని నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. పైపెచ్చు ఇన్నాళ్లూ భాగస్వామిగా చెప్పుకున్న బీజేపీపై విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇటీవల విడుదల చేసిన నిధుల వెనుక వైకాపా, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందేమోననే సందేహాన్ని పవన్ వ్యక్తం చేశారు. అన్నీ కలిసొస్తే తాను ముఖ్యమంత్రి కావచ్చని అభిమానుల కేరింతల మధ్య ప్రకటించారు. పనిలో పనిగా షణ్ముఖ వ్యూహం అంటూ తన మ్యానిఫెస్టోని కూడా ప్రకటించారు. మహానాడు సందర్భంగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు హామీలు గుప్పించారు. కత్తిపూడి సభలో జనసేనాని కూడా ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వస్తే రెండు పార్టీల మ్యానిఫెస్టోలు అమలు చేయాలి. జగన్ ప్రతీసారి చంద్రబాబు విశ్వసనీయతను ప్రశ్నిస్తుంటారు. హామీల అమలులో ఏ మాత్రం తడబడినా జగన్‌కు అతిపెద్ద అస్త్రం అందించినట్లవుతుంది. ప్రత్యర్థి బలహీనతతో ఆడుకోవడం, దానిని ప్రజల మెదళ్లలోకి ఎక్కించడం జగన్ పెద్ద బలం. వైసీపీ ఎంపీ 'నేను విడిగా వస్తానో, కలిసి వస్తానో ఇంకా డిసైడ్ చేయలే. తర్వాత చెప్తా' అని కత్తిపూడి సభలో పవన్ పేర్కొన్నారు. 'అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతా' అన్నారు. అంటే ఆయన లక్ష్యం అసెంబ్లీలో అడుగు పెట్టడమా? స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమా? విడిగా పోటీ చేసి ఓ నలభై, యాభై సీట్లు తెచ్చుకుని, తానే స్వయంగా ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారా లేదా కింగ్ మేకర్‌గా అవతరించాలనుకుంటున్నారా? లేదంటే ప్రత్యర్థులు ఆరోపిస్తున్నట్లు ఇది చంద్రబాబు స్క్రిప్ట్‌లో భాగమా లోకేష్ పాదయాత్ర రాయలసీమను దాటేవరకూ పవన్ వారాహిని బయటకు తీయలేదని ఆరోపిస్తున్నారు ఇదంతా తెదేపా వ్యూహమని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు.. ప్రాంతాల వారీగా, కులాల వారీగా ఓట్లను సమీకృతం చేయడమే తెలుగుదేశం లక్ష్యమని తేల్చి చెబుతున్నారు.. కేఏ పాల్ ఈ ఆరోపణలకు తగ్గట్లుగానే పవన్ కత్తిపూడి సభలో కాపుల గురించి ప్రస్తావించారు. 'కాపులను బీసీల్లో చేర్చలేమని చెప్పిన ముఖ్యమంత్రి మనకు అవసరమా' అంటూ ప్రశ్నించారు. అన్ని పదవులూ ఒకే సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారని పరోక్షంగా రెడ్లను విమర్శించారు. లోకేష్ రాయలసీమలో రెడ్లను ప్రసన్నం చేసుకోడానికి తంటాలు పడుతుంటే, పవన్ ఆ సామాజిక వర్గానికి వ్యతిరేకంగా మాట్లాడటం విశేషం. మొత్తమ్మీద పవన్ వారాహి యాత్ర ఎన్నో ప్రశ్నలను సంధిస్తోంది, ఎన్నో చిక్కుముడులు వేస్తోంది. వీటన్నింటికీ సమాధానం ఎన్నికలే చెబుతాయి.

## భార్యను నాటు తుపాకితో కాల్చిన భర్త

భద్రాద్రి, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బొజ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని పుల్లాడుతండా గ్రామంలో లావుడ్యా సమ తన భార్య శాంతి పై నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు. భార్య శాంతి దుకాణం కి పోయి ఇంటికి వస్తుండగా వీపు వెనుక భాగం నుండి భర్త నాటు తుపాకీ తో కాల్పులు జరపడంతో ఆమె తీవ్రవగా గాయపడింది. భార్యాభర్తలు ఇద్దరూ తరచూ గొడవలు పడుతుంటారని సమాచారం. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్షతగాత్రురాలిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జూలూరుపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భర్త పరారీలో ఉన్నాడు.

# పాపం...కోడికత్తి శ్రీను

విజయవాడ, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

ఏదైనా తప్పు చేయాలంటే.. మనిషికి గుండె ధైర్యం ఒక్కటే ఉంటే సరిపోదు. ఓ వేళ మనం నేరం చేసినట్లు వెలుగులోకి వచ్చినా.. పోలీసులు అరెస్ట్ చేసి.. జైల్లో పెట్టినా.. బెయిల్ ఇచ్చి బయటకు తీసుకు వచ్చే అండ దండా అయిన వారు బలంగా.. బలగంగా.. ఎవరో ఒకరు ఉండాలి. అలా కాకుంటే హత్య కేసులోనో, దాడి కేసులోనో మనం అరెస్ట్ అవుతామని ముందే తెలిస్తే... పనులన్నీ పక్కన పెట్టి.. ఆగ మేఘాల మీద ప్రత్యేక విమానంలో దేశ రాజధాని హస్తినకు వెళ్లి కేంద్రంలోని పెద్దలకు శాలువా కప్పి.. తిరుమల శ్రీవారి చిత్రపటంతోపాటు.. స్వామిలోరి కల్యాణం లడ్డు ప్రసాదంగా ఇస్తే.. ఆ దేవదేవుడి చిత్ర పటం సాక్షిగా అడిగిన కోరికలే కాదు.. మన మనస్సులోని కోరికలు సైతం వాళ్ల మనస్సుతోనే తెలుసుకొని.. మనకు, మనవారికి రక్షణగా చక్రం అడ్డు వేస్తారనేందుకు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకొంటున్న పరిణామాలే సజీవ సాక్ష్యం. ఇంకా క్లియర్ కట్‌గా చెప్పాలంటే.. అటు ఏపీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సొంత చిన్నాన్న వైయస్ వివేకా హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి.. నేటికి అరెస్ట్ కాలేదు. అలాగే ఢిల్లీ మద్యం కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ చీఫ్, తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పలుమార్లు ఢిల్లీలో ఈడీ విచారణకు సైతం హాజరయ్యారు. కానీ ఆమె నేటికి అరెస్ట్ కాకపోవడం గమనార్హం. ఉంటే గింటే ఈ విధంగా ఉండాలి. అలా అయితేనే మీడియాలో హైప్ ఉంటుంది. అందుకు తగ్గట్లుగా ప్రచారం సైతం ఊపందుకొంటుంది. అయితే 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్ట్ సాక్షిగా నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌పై శ్రీను అనే వ్యక్తి కోడి కత్తితో దాడి చేశాడు. ఆ కేసు విచారణ ఎన్ఐఏ కోర్టులో ఈ రోజు అంటే జూన్ 15వ తేదీన జరిగింది. ఈ సందర్భంగా కోడికత్తి శ్రీను.. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాసినట్లు తెలుస్తోంది. తాను 1,610 రోజులుగా బెయిల్ లేకుండా జైల్లోనే ఉన్నట్లు పేర్కొన్నాడు. అలాగే తాను ఇంకా ఎంత కాలం.. ఈ జైలు జీవితం గడపాలో తెలియడం లేదని.. విముక్తి కలిగించాలని విన్నవించుకొన్నాడు. అదేవిధంగా తనకు న్యాయం చేయాలని అనేక మార్లు కోర్టును కోరినా.. ఫలితం లేకపోయిందని.. అందుకే మీకు లేఖ రాయాల్సి వచ్చిందని సదరు లేఖలో కోడికత్తి శ్రీను పేర్కొన్నట్లు సమాచారం. కోడికత్తి శ్రీనుకు బెయిల్ రాకపోవడంపై ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం వైయస్ జగన్.. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయానికి ఎన్ఐఏ కోర్టు... 10 కిలో మీటర్ల దూరం కూడా ఉండదని.. కానీ ఆయన ఈ కేసులో కోర్టుకు హాజరు కారనే ఆరోపణలు సైతం పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. 2018 అక్టోబర్ 25న 294వ రోజు పాదయాత్ర ముగించుకొని వైఎస్ జగన్ హైదరాబాద్ తిరిగి వచ్చేందుకు విశాఖపట్నం విమానాశ్రయం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన వీఐపీ లాంజ్‌లో ఉండగా.. వెయిటర్.. సెల్ఫీ తీసుకుంటానని అంటూ వైఎస్ జగన్ వద్దకు వచ్చారు. అతను వస్తూనే.. వైఎస్ జగన్‌పై కోళ్ల పందెలకు ఉపయోగించే కత్తితో దాడి చేశాడు. ఈ సమయంలో అప్రమత్తంగా ఉన్న వైఎస్ జగన్ సహాయకులు దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ భుజానికి కత్తి తగలడంతో గాయమైంది. చిన్న గాయం కావడంతో వెంటనే జగన్ విమానం ఎక్కి వెళ్లిపోయారు. హైదరాబాద్ చేరుకున్న తరవాత సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరారు. ఆ ఆస్పత్రి వైద్యులు తొమ్మిది కుట్లేసినట్లుగా ప్రకటించారు. మూడు వారాల వరకూ రెస్ట్ తీసుకున్నారు. ఇది పెద్ద సంచలనం అయింది. ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న దర్యాప్తు మీద తమకు అనుమానాలు ఉన్నాయని హైకోర్టులో వైసీపీ నేతలు పిటిషన్ వేయడంతో కేసును కోర్టు ఎన్ఐఏకు ఇచ్చింది. విచారణ జరిపిన ఎన్ఐఏ 2019లోనే చార్జిషీటు దాఖలుచేసింది. ఈ దాడి కేసులో మొదటి ముద్దాయిగా జనిపల్లి శ్రీనివాస రావును పేర్కొన్నారు. చార్జిషీటుతో పాటు నిందితుడు శ్రీనివాసరావు విశాఖ జైల్‌లో రాసుకున్న 22పేజీల లేఖను కూడా కోర్టుకు అందజేశారు. ఈ కేసును రహస్యంగా విచారించాలని? విచారణకు సంబంధించిన వివరాలు మీడియాకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించ కూడదని.. మీడియా కూడా విచారణకు సంబంధించిన వివరాలు ప్రచురించ కూడదని అప్పట్లో ఎన్ఐఏ కోర్టు ఆదేశాలు జారీ చేసిందికేవలం 15 నిమిషాలు.. సీఎం వైయస్ జగన్ సమయం కేటాయిస్తే.. సరిపోతోందని వాదనలు సైత ం వస్తున్నాయి. అయితే వైయస్ జగన్ ఉద్దేశ పూర్వకంగానే తన న్యాయవాదులతో పిటిషన్లు వేయించి.. కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ కేసులో ఎటువంటి కుట్రకోణం లేదని ఇప్ప టికే ఎన్ఐఏ అధికారుల సుస్పష్టం చేసిన విషయం విధితమే. వైయస్ఆర్ తనయుడు వైయస్ జగన్.. ముఖ్యమంత్రి కావడం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆయన ముఖ్యమంత్రి అయితే రాజన్న రాజ్యం వస్తుందని భావించి.. ఆ క్రమంలో వైయస్ జగన్‌పై దాడి చేస్తే.. ఆయనకు ప్రజల్లో సింపతి వస్తుందని భావించి.. ఆ క్రమంలో దాడి చేసిన.. ఎరక్కపోయి దాడి చేసి జైల్లో ఇరుక్కుపోయిన శీను బాబు లాంటి వారు.. జీవిత కాలం బెయిల్ రాకుండా... జైల్లోనే ఉండిపోయినా.. ఏ మాత్రం ఆశ్చర్యపడనక్కర్లేదేనే ఓ చర్చ సైతం పొలిటికల్ సర్కిల్‌లో ఊపందుకొంది.

# ఏపీలో ఏం జరుగుతోంది

● అర్థం కాని రహస్య భేటీ

విజయవాడ, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

వారం రోజులుగా ఏపీ రాజకీయాల్లో ఒకటే అలజడి. ఉన్నట్లుండి బీజేపీ పెద్ద టర్న్ తీసుకుంది. ఏపీలో అధికార వైసీపీకి వ్యతిరేకంగా మాటల యుద్ధం ప్రారంభించింది. అది కూడా స్థానిక నాయకులు కాదు. భారతీయ జనతా పార్టీ టాప్ బాస్ లే వైసీపీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా... హోంమంత్రి అమిత్ షా బహిరంగ సభా వేదికల మీద వైసీపీని టార్గెట్ చేయడంతో అందరూ అసలేం జరిగిందనే చర్చ ప్రారంభించారు. కారణం ఏంటన్నది స్పష్టంగా తెలియడం లేదు కానీ.. మార్పు మొదలైంది మాత్రం జూన్ 3 న చంద్రబాబు ఢిల్లీ యాత్ర తర్వాతే. చాలా ఏళ్ల తర్వాత చంద్రబాబు బీజేపీ నేతల్ని నేరుగా కలవడానికి వెళ్లారు. పిలుపు కూడా వారి నుంచే వచ్చిందని టీడీపీ వర్గాల నుంచి ప్రచారం జరిగింది. అయితే ఏ విషయాన్నైనా భారీగా ప్రచారం చేసుకునే తెలుగుదేశం పార్టీ ఇంత ముఖ్యమైన మీటింగ్ తర్వాత మాత్రం మాట్లాడలేదు. చంద్రబాబు పర్యటన ఫెయిల్ అయిందని అక్కడ బీజేపీ నుంచి ఎలాంటి హామీ రాకపోవడం వల్లే బాబు సైలంట్ అయ్యారని వైసీపీ వర్గాలు ప్రచారం కూడా చేశారు. కానీ ఆ తర్వాత వారం రోజులకు దాని ఫలితం కనిపించింది. శ్రీకాళహస్తి నుంచి జేపీ నడ్డా, విశాఖ వేదికగా అమిత్ షా జగన్ ను ఊపిరితిప్పుకోనీయకుండా ఆరోపణలు చేశారు. బీజేపీ–వైసీపీ బంధం అన్నది బహిరంగమే. టీడీపీతోదూరం అయ్యాక బీజేపీ జగన్ మోహనరెడ్డికి అన్ని విధాలుగా సహకరిస్తున్న విషయం అందరికీ విదితమే. ఎప్పుడూ అందుతున్న అప్పుల సాయంతో పాటు...ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న నిధులను కూడా విడుదల చేయడమే అందుకు సాక్ష్యం. మరి తమతో ఎంతో సఖ్యతగా ఉంటున్న వైసీపీ విషయంలో బీజేపీ స్టాండ్ మారడానికి కారణం ఏంటి... ?

తెలుగుదేశం మంత్రాంగం ఫలించిందా..? వైసీపీ ఆరోపిస్తున్నట్లు బీజేపీలోని టీడీపీ కోవర్టులు పనిని విజయవంతంగా చేయగలిగారా.. అన్నది తేలాలి. అదే నిజమైతే అసలు ఆ రోజు ఏం జరిగిందన్నది ముఖ్యం. చంద్రబాబుతో సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు, అమిత్ షా కూడా అన్నారు. పొత్తులకు సంబంధించిన సమీకరణాలు, పరిణామాలపై చంద్రబాబు ప్రజంటేషన్ కూడా ఇచ్చినట్లు తెలుగుదేశం వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఇంకో పక్క ఈ మీటింగ్ చాలా తక్కువ సేపు జరిగిందని.. అమిత్ షా చంద్రబాబుతో సరిగ్గా మాట్లాడలేదని ఓ రకంగా మీటింగ్ ఫెయిల్ అని బీజేపీలోని చంద్రబాబు వ్యతిరేకులు ప్రచారం చేశారు. కానీ ఇక్కడ విషయం ఏంటంటే .. మీటింగ్ పొత్తుల విషయంలోనే సక్సెస్ అయ్యిండాల్సిన పనిలేదు. కొన్ని సందర్భాల్లో పొత్తు లేకపోవడం కూడా సక్సెస్ కిందే లెక్కే. ఒకవేళ పొత్తు కుదిరితే మరో పార్టీకి సక్సెస్ కింద లెక్క. అలాంటి సంక్లిష్టమైన పరిస్థితి ఏపీలో ఉంది..

1. ఇక్కడ కలిసిన పర్పస్ ఏంటన్నది ముఖ్యం కానీ.. పొత్తు కుదిరిందా లేదా అన్నది కాదు. ఏపీలో రాజకీయ పార్టీల పరిస్థితి ఎలా ఉందంటే.. ఏవీ కూడా బీజేపీని కాదనే పరిస్థితుల్లో లేవు. తమ తమ సమస్యల వల్ల జగన్ మోహనరెడ్డి కానీ.. చంద్రబాబు నాయుడు కానీ.. పవన్ కల్యాన్ కానీ బీజేపీని గట్టిగాఎదిరించే పరిస్థితి లేదు.

2. బీజేపీ ఎప్పటి నుంచో ఎన్డీఏ లో చేరాలని ఒత్తిడి తెస్తున్నా.. తనకున్న మైనార్టీ ఓట్లు దూరం అవుతాయాన్న ఉద్దేశ్యంతో జగన్ పార్టీకి దూరంగా ఉంటూనే ప్రభుత్వానికి మాత్రం దగ్గరగా ఉంటున్నారు.

3. బీజేపీని దూరం చేసుకుని నష్టపోయామని.. ఈ ఎన్నికల్లో గెలవాలంటే కేంద్రం అండ ఉండాలని తెలుగుదేశం అనుకుంటోంది. అదే సమయంలో బీజేపీతో కలిస్తే.. ప్రజల్లో వ్యతిరేకత వస్తుందన్నభయమూ ఉంది. ఇవన్నీ తెలిసే.. బీజేపీ నేతలను కలవడానికి చంద్రబాబు వెళ్లారు. మరి ఆ కలవడం పొత్తు కోసమా.. లేక సయోధ్య కోసమా.. సయోధ్య ఫలించినందునే బీజేపీ వైసీపీమీద దాడులు మొదలు పెట్టిందా.. లేక టీడీపీతో చెడడం వల్లే వైకాపాను టార్గెట్ చేసిందా.. ?అదేంటి టీడీపీ తో సయోధ్య కుదరకపోతే.. వేసీపీని టార్గెట్ చేయడం ఏంటి.. టార్గెట్ చేయాల్సింది టీడీపీని కదా అన్న అనుమానం రావొచ్చు. ఇక్కడే చాలా మందికి అనుమానాలున్నాయి. బీజేపీ పర్పస్ ఫుల్ గా వైసీపీని టార్గెట్ చేస్తుందా అన్న అనుమానాలు అవి. మైనార్టీ ఓట్లను కన్సాలిడేట్ చేసి.. మెజార్టీ ఓట్లను పొందడం కోసం.. ఎంఐఎం బీజేపీ రహస్య అవగాహనకు వచ్చాయన్న ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇక్కడ కూడా అదే ట్రిక్ వాడబోతున్నారని కొంతమంది టీడీపీ నేతల అనుమానం. కిందటి ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓట్లు నోటా కన్నా తక్కువ. 0.8శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత ఆ పార్టీ బలం పుంజుకున్న సూచనలైతే లేవు. మరి ఇంత తక్కువ ఓటు శాతంతో బీజేపీ ఏ పార్టీకైనా ఏం సాయం చేయగలుగుతుంది... ? కాబట్టి ఓట్ల మద్దతు ద్వారా కాకుండా.. ఓట్లను కన్సాలిడేట్ చేయడం ద్వారా సాయం చేసే అవకాశం ఉంది. మైనార్టీలు వైసీపీకి దూరం కాకుండా వారి ఓట్లను పటిష్టం చేసే ఉద్దేశ్యంతోనే ఉత్తిత్తి ఫైటింగ్ చేస్తున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి.. వైసీపీ నేతలు బీజేపీ విషయంలో డౌన్ టోన్ తో మాట్లాడటం చూస్తుంటే ఆ అనుమానాలు మరింతగా కలుగుతున్నాయని మొదటి రెండు రోజులూ విశ్లేషణలు నడిచాయి. ఇప్పుడు ఆ అనుమానాలు మరింతగా పెరగడానికి కూడా ఆస్కారం కలుగుతోంది. ఎందుకంటే బీజేపీ రియాక్షన్ తర్వాత తెలుగుదేశం స్పందించిన తీరు అలా ఉంది. బీజేపీ సభలు జరిగిన తర్వాత టీడీపీ నుంచి ఎవరూ మద్దతుగా మాట్లాడలేదు. పైగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు.. ఇన్నాళ్లూ వైసీపీకి సాయం చేసింది మీరు కాదా అని బీజేపీని నిందించారు. కుప్పం పర్యటనలో చంద్రబాబు కూడా అదే టోన్ లో మాట్లాడారు. "బీజేపీ చేస్తున్న ఆరోపణలకు సమాధానం ఇవ్వండి " అనకుండా మరి "తప్పు చేస్తే చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారు" అని బీజేపీనే ప్రశ్నించారు. టీడీపీ స్పందిస్తున్న తీరు చూస్తుంటే.. బీజేపీ ? వైసీపీ మధ్య రహస్య అవగాహన ఉందా అన్న అనుమానాలకు ఆజ్యం పోస్తున్నట్లు ఉంది. ఇక జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కూడా బీజేపీ అండ లేకుండానే ఇన్నాళ్లూ అప్పులు తెచ్చుకున్నారా అన్నారు. మొత్తానికి ఈ పరిణామాలు అన్నీ చూశాక.. ఆ రోజు ఏదో కీలకమైన పరిణామమే జరిగిందన్న విషయం రూఢీ అవుతోంది. ముందుగా చెప్పుకున్నట్లు మీటింగ్ పర్పస్ పొత్తు కుదరడం ఒక్కటే కాకపోవచ్చు. వాళ్ల ఉద్దేశ్యం ఏంటన్నదే ముఖ్యం. టీడీపీ పర్పస్ నెరవేరి నట్లైతే.. బీజేపీ నిజంగానే వైసీపీని ఎదిరిస్తోందనుకోవాలి. అదే సమయంలో బీజేపీని నేరుగా సమర్థిస్తే.. కలిగే నష్టాన్ని గుర్తించి... టీడీపీ బీజేపీని కూడా ఓ మాట అంటోందనుకోవాలి. లేదా బీజేపీ తమకు సహాయకారిగా ఉన్న జగనే కావాలనుకుంటుంటే.. చంద్రబా బు మీటింగ్ ఫెయిల్ అయి ఉండాలి. రహస్య అవగాహనలో భాగం గా పైకి ఫైట్ చేస్తూ ఉండాలి. ఏ రెండిట్లో ఏది నిజమో తెలీడం లేదు కానీ.. రాజకీయాలు మాత్రం పైకి కనిపించేంత ప్లెయిన్ గా లేవన్నది మాత్రం నిజం.

# టీ కాంగ్రెస్ లో షర్మిల తుఫాను

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. కొత్త ఎత్తులు, కొత్త పొత్తులు తెరపై కొస్తున్నాయి. సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయంతో లెక్కలు మారిపోయాయి. అంత వరకు తెలంగాణ రాజకీయాల్లో మూడవ స్థానంలో ఉందని అనుకున్న హస్తం పార్టీని విశ్లేషకులు పై మెట్టుకు తీసుకుపోయారు. బీజేపీని మూడవ స్థానంలోకి నెట్టేశారు.అదే సమయంలో బీజేపీలో అంతవరకు కొంత గుంభనంగా ఉన్న అంతర్గత విభేదాలు, ఒక్కసారిగా భగ్గుమన్నాయి. అలకలు,లుకలుకలు బయట కొచ్చాయి. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య పార్టీ నేతలు గీతలు గీసుకున్నారు. రెండుగా విడిపోయారు. రహస్య భేటీలు, నాయకుల ఢిల్లీ యత్రాలతో మీడియా కథనాలు, మేథావుల విశ్లేషణలతో బీజేపీ ఇమేజ్ డ్యామేజైంది. దీనికి తోడు గత నాలుగైదు నెలలకు పైగా, ఇటా అటా అని ఊగిసలడుతున్న బీఆర్ఎస్ బహిష్కృత నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి శ్రీనివాస రావు చివరకు హస్తంతో చేతులు కలిపేందుకు సిద్ధమవడంతో కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ ఇంకొంత పెరిగింది. బండిని మార్చేది లేదని బీజేపీ నేతలు స్పష్టం చేసినా రాష్ట్రకార్యవర్గాన్ని విస్తరించినా, ఫలితం కనిపించడం లేదు. అయితే కర్ణాటక విజయంతో మంచి ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీలో అంతా బాగుందా? విభేదాలు తొలిగి పోయాయా? అంటే లేదనే సమాధానమే వస్తోంది. నిజానికి, కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కనిపిస్తున్న ప్రశాంతత తుపాను ముందు ప్రశాంతత మాత్రమే, అనే మాటలు వినిపిస్తున్నాయి. కర్ణాటక ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ ను పెంచాయి కానీ అదే సమయంలో తెలంగాణ పార్టీ వ్యవహారాల్లో కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమేయం పెరగడం టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వర్గాన్ని ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. ముఖ్యంగా వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు దివంగత కాంగ్రెస్ నాయకుడు వైఎస్సార్ కుమార్తె వైఎస్ షర్మిల తమ పార్టీని ని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నారని వస్తున్న వార్తలు పార్టీలో దుమారం రేపుతున్నాయి. నిజానికి కర్ణాటక ఎన్నికలకు ముందు బీజేపీలో కనిపించిన ప్రశాంతతే ఇప్పుడు కాంగ్రెస్ లో కనిపిస్తోందని అంటున్నారు.షర్మిల విషయంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన అభ్యంతరం పార్టీలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా కర్ణాటక ఫలితాలు వెలువడిన వెంటంటే షర్మిల బెంగుళూరు వెళ్ళారు. డీకే శివకుమార్ ను కలిసి అభినందనలు తెలిపారు. అలాగే అది జరిగిన వారం పదిరోజుల వ్యవధిలో ఆమె మరో మారు బెంగుళూరు వెళ్లి డీకే శివకుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇక అక్కడి నుంచి షర్మిల వైఎస్సార్ ? టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్నారని టీపీసీసీ పగ్గాలు చేపట్టనున్నారనే ప్రచారం మొదలైంది. అయితే ఆమె ఆ వార్తలను ఖండిచారు. అయినా షర్మిల విషయంలో కాంగ్రెస్ పార్టీలో గందరగోళం కొనసాగుతూనే వుంది. ఆమెను పార్టీలోకి ఆహ్వానించే విషయంలో అభిప్రాయ బేధాలు భగ్గుమంటున్నాయి.వైఎస్సార్ తో కలిసి పనిచేసిన సీనియర్ నాయకులు షర్మిలకు స్వాగతం పలుకుతున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరితే స్వాగతిస్తామని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ప్రకటించారు. మరోవైపు డీకే శివకుమార్ ద్వారా రేవంత్ రెడ్డికి చెక్ పెట్టేందుకు షర్మిలను అస్త్రంగా ప్రయోగిస్తున్నారని రేవంత్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది.రేవంత్ రెడ్డి, తాజాగా తాను పీసీసీ అధ్యక్షునిగా ఉన్నంతవరకు తెలంగాణలో షర్మిల రాజకీయాలు సాగనీయనని తేల్చి చెప్పారు. ఒక విధంగా శపథమే చేశారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నదే ఆంధ్ర పాలన నుంచి విముక్తి కోసం. ఇప్పుడు రాష్ట విభజనకు వ్యతిరేకంగా పనిచేసిన ఆంధ్ర పాలకులను ఎలా పార్టీలో చేర్చుకుంటాం అని ప్రశ్నిస్తున్నారు. ఏపీకి చెందిన షర్మిల వచ్చి తెలంగాణలో నాయకత్వం వహిస్తానంటే ఎలా ఊరుకుంటామంటూ నిప్పులు చెరిగారు. షర్మిల ఏపీ కాంగ్రెస్‌కి పని చేస్తే స్వాగతిస్తానంటూ హితవు పలికారు. షర్మిల ఏపీసీసీ చీఫ్‌గా పని చేస్తే.. సహచర పీసీసీ అధ్యక్షునిగా వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలుస్తానని చెప్పుకొచ్చారు. అంతే కానీ.. తెలంగాణలో ఆమె నాయకత్వంలో పనిచేసేది లేదని కుండబద్దలు కొట్టేశారు. తాను కాంగ్రెస్ లో ఉన్నంత వరకు షర్మిల నాయకత్వం తెలంగాణలో రానివ్వనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అదలా ఉంటే రాహుల్ గాంధీ, ప్రధానంగా 2024 లోక్ సభ ఎన్నికలపై దృష్టిని కేద్రీకరించినందున, ఈ సవత్సరం చివర్లో తెలంగాణ సహా జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను కాంగ్రెస్ అధిష్టానం ప్రియాంకా వాద్రా అప్పగించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆమె ఇప్పటికే మధ్య ప్రదేశ్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. త్వరలో తెలంగాణలోనూ ప్రియాంక పర్యటించనున్నారు. ముఖ్యంగా జూపల్లి, పొంగులేటి సహా మరికొందరు ముఖ్య నాయకుల చేరికలు ఆమె సమక్షంలో అదీ కూడా నల్గొండ వేదికగా జరగనున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీతో ఉన్న సన్నిహిత సంబంధాలతో ఇంతకాలం సీనియర్ నాయకులపై పైచేయి, సాధిస్తూ వచ్చిన రేవంత్ రెడ్డిపై ఇక సీనియర్ నాయకులు పైచేయి సాధించే అవకాశం లేక పోలేదని అంటునారు. అందుకే రేవంత్ రెడ్డి తాను పీసీసీ చీఫ్ గా ఉన్నంత వరకు షర్మిలను గాంధీ భవన్ మెట్లు ఎక్కనీయనని శపథం చేశారని అంటున్నారు.

# కథ రామాయణమే అయినా..


ఆదిపురుష్ రాముడే అయినా ఆదికావ్యానికి అనవసర హంగులు తనకు నచ్చిన విధంగా తీర్చిన ఓం రౌత్ రామాయణ గాథపై పట్టు కోల్పోయిన దర్శకుడు రామాయణం ఆదికావ్యం. ఆ కథ యుగయుగాలుగా ఎప్పుడు విన్నా..ఎప్పుడు చిత్రంగా చూసినా తనివితీరదు. అలాంటి కావాల్యన్ని దృశ్యరూపంలోకి తెచ్చేముందు అనేక విధాలుగా తపస్సు చేయాల్సి ఉంటుంది. అయితే ఓం రౌత్ తీసుకుని వచ్చిన ఆదిపురుష్ రామాయణ కథనే అయినా తనకు నచ్చినట్లుగా, మార్పులు చేసి తీయడం వల్ల రామాయణం తెలిసిన సగటు మనిషికి నచ్చకపోవచ్చు. అంతేగాకుండా ఇలా తీసాడేంటన్న బాధా కలగవచ్చు. ఇప్పుడు అదే జరిగింది. ప్రభాస్,కృతి సనన్ జంటగా, దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కించిన 'ఆదిపురుష్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇది రామాయణం ఆధారంగా తీసిన సినిమా అని విడుదలకి ముందు చెప్పాడు. ఈ సినిమాకి ఈమధ్య కాలంలో ఏ సినిమాకి రానంత క్రేజ్ వచ్చింది.గ్రాఫిక్స్ కలబోతలో ఈ సినిమాకి సుమారు రూ. 500 కోట్లు ఖర్చు అయిందని అంచనా. అలాగే ఈ సినిమా విడుదలకి ముందు ఆ చిత్ర నిర్వాహకులు స్వామి హనుమకు ఒక సీట్ ఖాళీగా వుంచుతాము అని కూడా చెప్పారు, అంటే ఈ సినిమాకి చిత్ర నిర్వాహకులు ఎంతలా ప్రమోట్ చేశారో చెప్పొచ్చు. ఈ సినిమా ప్రచార చిత్రం ముందు విడుదల చేసినప్పుడు చాలా విమర్శలు వచ్చాయి. అయితే అందరికీ తెలిసిన కథే అయినందున... సినిమా తీసేముందు ఇదో ఆదికావ్యం అన్న స్పృహను కోల్పోరాదు. అలాగే ఇదో ఇతిహాసం అన్న విషయాన్ని మరువరాదు. రాముడి వనవాసంతో కథ మొదలవుతుంది. వనవాసానికి వెళ్ళినప్పుడు, సీత మాయలేడిని చూసి రాముడికి చెప్తుంది. ఆ తరువాత ఆ మాయలేడిని వెతుక్కుంటూ రాముడు వెళతాడు. ఆ మాయలేడి రాముడు గొంతుతో




అరవటం, సీత వెంటనే శేష్ ని కూడా రాముడికి సాయంగా వెళ్ళమంటుంది. శేష్ వెళ్లిన తరువాత రావణుడు సన్యాసి వేషంలో సీత దగ్గరకి భిక్షకి రావటం, సీత బయటకి వచ్చి బిక్ష వేస్తుండగా రావణాసురుడు ఆమెను ఎత్తుకుపోతాడు. రాముడు, శేష్ అది మాయలేడి అని తెలుసుకొని తిరిగి వచ్చిన తరువాత జటాయువు రావణ అని పేరు చెప్పి మరణిస్తుంది. రాముడు అప్పుడు సుగ్రీవుడితో మైత్రి చేసుకొని వానర సైన్యం సహాయం కోరతాడు. అక్కడే హనుమ కూడా కలుస్తాడు. వానర సైన్యంతో రావణుడు మీద యుద్దానికి వెళ్లి రావణుడు ఎత్తుకుపోయిన సీతను తిరిగి రాముడు పొందుతాడు. దర్శకుడు ఓం రౌత్ ఈ 'ఆదిపురుష్' సినిమా చేసినప్పుడు దానిమీద అసలు రీసెర్చ్ చెయ్యలేదని అర్థం అవుతోంది. ఎందుకంటే మొదటి సన్నివేశం నుండి చివరి వరకు తనకు నచ్చినట్టుగా తన ఊహకు అందినట్టుగా సన్నివేశాలను రూపొందించి తీసుకున్నాడు కానీ, వాల్మీకి రామాయణం కానీ, ఏ ఇతర రామాయణాలు ప్రాతిపదికగ కానీ చూసి తీసినట్టు సినిమాలో ఒక్క సన్నివేశం కూడా కనిపించదు. చాలామంది ప్రజలకు ముఖ్యంగా తెలుగు వారికి రామాయణ, భారత, భాగవతాలు గురించి బాగా తెలుసు. ఇప్పటి యువతకు కూడా అంతోఇంతో ఈ ఇతిహాసాల మీద అవగాహన వుంది. అందుకని సినిమా కోసం కొన్ని సన్నివేశాలు రాసుకున్న మూల కథని మార్చకూడదు, వక్రీకరించకూడదు.కానీ ఇక్కడ దర్శకుడు ఓం రౌత్ ఏమి చేసాడంటే తనకి నచ్చినట్టుగా తనో రామాయణం రాసుకున్నట్టుగా అనిపిస్తోంది. ఆదిపురుష్ సినిమా చూస్తున్నంత సేపూ ప్రేక్షకుడికి ఒక పౌరాణిక సినిమా చూసినట్టుగా, ఆ భక్తి, ఆ డివోషన్ కనపడాలి. కానీ ఓం రౌత్ అవేమీ సినిమాలో చూపించలేకపోయాడు, అందుకని ఒక ఇంగ్లీష్ సినిమా చూస్తున్నామా లేక ఇంకో సినిమా యానిమేషన్ చూస్తున్నామా అన్న భావన కలుగుతుంది కానీ పౌరాణిక సినిమా చూస్తున్నామన్న ధ్యాస కలగదు. భావోద్వేగం అసలు లేదు. అసలు ఏ రామాయణం లో కూడా లేని సన్నివేశాలని ఓం రౌత్ కొత్తగా సృష్టించాడు. ఆ వానర సైన్యం లో ఒక్క హనుమ తప్పు మిగతా వాళ్ళు అందరూ ఎదో వింత జంతువుల్లా చూపించాడు. సుగ్రీవుడిని కూడా ఎదో వింత జంతువులా చూపించాడు. ఇది సరే, మరి రావణాసురుడిని అయితే మరీ హాలీవుడ్ సినిమాలో విలన్ లా చూపించాడు. లంక ఎంత అందంగా వర్ణించారు రామాయణంలో, అటువంటి లంకని హాలీవుడ్ సినిమాలో చూపించినట్టు ఒక వికృత పట్టణం, అందులో వికృతంగా వుండే ఆ వింత మనుషులు కనిపిస్తారు. రావణుడు సీతను ఎత్తుకుపోతుంటే రాముడు చూస్తాడు. చూసి పరిగెడుతూ ఉంటాడు. రాముడు చూస్తే వెంటనే బాణం వేసి రావణుడిని ఆపాలి ..ఆపితే రామాయణ కథ అక్కడితో ఆగిపోవాలి. అలాగే హనుమ సముద్ర లంఘనం చేసి లంకకి వెళ్లి సీతమ్మవారి కనపడేటట్టు చెట్టు మీద నుండి ఉంగరం కింద పడేస్తాడు. అలాగే హనుమంతుడు సీతతో మాట్లాడుతున్నప్పుడు కొంతమంది రాక్షసులు చూస్తారు. సీత ముందే హనుమంతుడు రాక్షసులకు మధ్య యుద్ధం. ఇదెక్కడి రామాయణంలో ఉందో తెలియదు. సీతమ్మ దర్శనం అయ్యాక లంకలో విశేషాలను తెలుసుకోవడానికి స్వామి హనుమ అశోక వనాన్ని కావాలనే ధ్వంసం చేస్తే, అక్కడకి రాక్షసులు వస్తారు. అది అందరికి తెలిసిన విషయం. వాలి సుగ్రీవులు ఇద్దరూ ఒకేలా వుంటారు, అందుకని సుగ్రీవుడు వాలిని యుద్దానికి పిలిచి ఓడిపోయి వెనక్కి వస్తే, రాముడు ఇద్దరూ ఒకేలా వున్నారు, ఆ విషయం నాకు తెలీదు, అందుకని సుగ్రీవుడి మెడలో ఒక పూల దండ వేసి యుద్ధనికి వెళ్ళమంటారు. అప్పుడు చెట్టు చాటు నుండి వాలిని సంహరిస్తాడు. ఇక్కడ ఓం రౌత్ రామాయణం వేరేలా చూపిస్తాడు. ప్రతి పాత్రని, ఆ పాత్ర వ్యక్తిత్వాన్ని, ఔన్నత్యాన్ని మార్చేశాడు. నార చీరలు ధరించి వనవాసం అయ్యేంత వరకు, సీతారామ లక్షణులు ఉంటారు. కానీ ఓం రౌత్ తనకి నచ్చిన చీరని సీతకి కట్టించాడు. ఇదేమి వికృతమో. మండోదరి పాత్ర మరీ విచిత్రంగా చూపించాడు. ఒక్క నేపధ్య సంగీతం మాత్రం ఫరవాలేదని పించారు. రాముడు, లక్ష్మణుడు, సీత, రావణుడు, హనుమంతుడు ఇలా పేర్లు పలుకుతాం,ఈ శేష్ ఏంటబ్బా? ఎక్కడ నుండి వచ్చాడు? రాఘవ ఒకే కానీ, రామా అనే అంటాం కదా మనం. ఇలాంటి కావ్య వక్రీకరణ వల్ల రాబోతే తరంలో ఇదే నిజం కావచ్చన్న భ్రమ ఉంటుంది. పాత్రల మూలాన్ని దెబ్బతీయడం, గ్రాఫిక్స్ పేరుతో ఆకారాలు మార్చడం, సందర్భం లేకుండా చేయడం వంటి విపరీత పోకడల కారణంగా మూల రామాయణకథ దెబ్బతిన్నదనే చెప్పాలి.

# పుష్ప- 2 సినిమాపై భారీ అంచనాలు

ఇంటర్వెల్ తరవాత ఊహించని ట్విస్ట్ అల్లు అర్జున్.. సుకుమార్ కాంబోలో రూపొందుతున్న పుష్ప 2 సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను దర్శకుడు సుకుమార్ రూపొందిస్తున్నాడు. దాదాపు రెండేళ్ల సమయం తీసుకుని మరీ రూపొందిస్తున్న ఈ సినిమాలోని ప్రతి ఎలిమెంట్ మరియు ప్రతి సీన్ కూడా చాలా స్పెషల్ గా ఉంటుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. పుష్ప సినిమాలోని పాత్రలు మరియు సన్నివేశాలు మాస్ ఆడియన్స్ తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అందుకే పుష్ప సినిమా రూ.400 కోట్ల వసూళ్లు చేసింది. ఇప్పుడు వెయ్యి కోట్ల టార్గెట్తో పుష్ప 2 సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. అందుకే పుష్ప 2 సినిమా లోని ప్రతి సన్నివేశాన్ని కూడా అత్యంత జాగ్రత్తలు తీసుకుని రూపొందిస్తున్నారు. అలాంటిది ఇంటర్వెల్ సన్నివేశం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. సుకుమార్ శిష్యుల నుండి అందుతున్న సమాచారం




ప్రకారం ఈ సినిమా ఇంటర్వెల్ ట్విస్ట్ ను ఏ ఒక్కరు కూడా ఊహించలేరు అంటున్నారు. సినిమా ఇంటర్వెల్ ట్విస్ట్ కు అంతా కూడా షాక్ అవుతారు అంటూ వారు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. రష్మిక మందన్నా పాత్ర కి ఈ ట్విస్ట్ ముడిపడి ఉంటుందని కూడా వారు చెబుతున్నారు. ఇంతకు ఆ ట్విస్ట్ ఏంటి... రష్మిక మందన్నా సెకండ్ పార్ట్ లో మరింత కీలకంగా ఉండబోతుందా అనేది చూడాలి అంటే సినిమా విడుదల అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే. మైత్రి మూవీ మేకర్స్ వారు దాదాపుగా నాలుగు వందల కోట్ల రూపాయల బ్జడెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మరో వైపు ఈ సినిమా కోసం దేవి శ్రీ ప్రసాద్ అంతకు మించి అన్నట్లుగా సంగీతాన్ని ఇచ్చేందుకు కుస్తీలు పడుతున్నాడు. మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్ ఈ పార్ట్ లో చాలా కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. విడుదల విషయమై దసరా వరకు క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# అవికాగోర్..ప్రధాన పాత్రలో 1920: హారర్స్ ఆఫ్ ది ఆర్ట్

ట్రైలర్ను ఆవిష్కరించిన నటుడు నాగార్జున అవికా గోర్ ప్రధాన పాత్రలో కృష్ణ భట్ తెరకెక్కిస్తోన్న చిత్రం '1920: హారర్స్ ఆఫ్ ది ఆర్ట్'. సరైన అవకాశాల కోసం చూస్తున్న సమయం లో అవికాకి వచ్చిన గ్రేట్ చాన్స్ ఇది. ఇప్పటికే అమ్మడికి కెరీర్ టాలీవుడ్ చరమాంకదశలో ఉంది.ఈ నేపథ్యంలో హిందీ సినిమా లో ఛాన్స్ రావడం..అది తెలుగు లోనూ రిలీజ్ అవ్వడంతో అవికా గోర్ పేరు మళ్లీ వినిపిస్తుంది. ఈ సినిమాకి మహేష్ భట్ కథ అందించడంతో పాటు నిర్మాణం లోనూ భాగమవుతున్నారు. విక్రమ్ భట్ తెరకెక్కించారు. ఈ సినిమా ప్రచారం కోసం మేకర్స్ కింగ్ నాగార్జునని రంగం లోకి దించినట్లు తెలుస్తుంది. ట్రైలర్ ని ఆయన చేతుల మీదుగానే లాంచ్ చేసారు. అనంతరం సినిమా ని ఉద్దేశించి కింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. నాకు హారర్ సినిమాలు చూడాలంటే భయమేస్తుంది. కానీ ఈ సినిమా చూడాలనిపిస్తుంది. ట్రైలర్ చూస్తున్నంత సేపు నన్నొక నిశబ్దం అవహించినట్లు అయింది. నిజంగా భయపడ్డాను. అందుకే దాన్ని పొగొట్టుకోవడానికి నవ్వాను' అని అన్నారు. ఇటీవలి కాలం లో హిందీ సినిమాల్ని ప్రమోట్ చేయడానికి టాలీవుడ్ టాప్ స్టార్లు పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా రిలీజ్ ల్లో భాగంగా ఒకరి సినిమాల్ని మరొకరు ప్రమోట్ చేసుకోవాలి అన్న కాన్సెప్ట్ లో భాగంగా ఇలా ప్రచారానికి సహకరిస్తున్నారు. గతంలో 'లాల్ సింగ్ చడ్డా' సినిమాని నాగార్జున..చిరంజీవి ప్రమోట్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే 'ఆర్ ఆర్ ఆర్' చిత్రాన్ని అమీర్ ఖాన్ హిందీ లో ప్రమోట్ చేసారు.ఇక సల్మాన్ ఖాన్...సంజయ్ దత్ లాంటి వారు సౌత్ సినిమాల పై ఆసక్తి చూపిస్తున్నారు. ఇక్కడి సినిమాల్లో గెస్ట్ అప్పిరయన్స్ ఇస్తున్నారు. సల్మాన్ గాడ్ ఫాదర్ లో నటించడం..సంజయ్ దత్ 'కేజీఎఫ్-2' లో నటించడం తెలిసిందే. ప్రస్తుతం సైఫ్ అలీఖాన్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా సహా మరో తెలుగు సినిమా లో విలన్ పాత్ర పోషిస్తున్నారు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM